ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 10TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 250 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 10 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 250 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఐపీఎల్ వేలం కోసం ఎంపికైన 350 మంది ఆటగాళ్ళు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్ కోసం జరిగే మినీ వేలంలో మొత్తం 350 మంది ఆటగాళ్లను షార్ట్‌లిస్ట్ చేశారు. బీసీసీఐ వారి జాబితాను విడుదల చేసింది. ఇందులో 16 మంది క్యాప్డ్ భారతీయ ఆటగాళ్లు, 96 మంది క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. 224 మంది అన్‌క్యాప్డ్ భారతీయ ఆటగాళ్లు. 14 మంది అన్‌క్యాప్డ్ విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొదటి సెట్‌లో కామెరూన్ గ్రీన్, సర్ఫరాజ్ ఖాన్, డేవిడ్ మిల్లర్, పృథ్వీ షా వంటి పెద్ద ఆటగాళ్లు ఉంటారు. బేస్ ధరను పరిశీలిస్తే, మొత్తం 350 మంది ఆటగాళ్లు 8 వేర్వేరు కేటగిరీల్లో ఉన్నారు.

## జపాన్‌లో భారీ భూకంపం..


- రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు
- భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
- సునామీ హెచ్చరికలు జారీ!

హొక్కైడో,డిసెంబర్9అక్షరం న్యూస్)

జపాన్ తీరంలో తీవ్ర భూకంపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో చలి పంజా..



- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
- సాధారణంకంటే కనిష్ట ఉష్ో?గ్రతలు నమోదు

హైదరాబాద్,డిసెంబర్9అక్షరం న్యూస్)

తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ో?గ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో

మిగతా 2వ పేజిలో..

## స్కూళ్లకు 6 రోజుల సెలవు

హైదరాబాద్,డిసెంబర్9( (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం,

మిగతా 2వ పేజిలో..

# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం
- విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్9 (అక్షరం న్యూస్)

తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడా నికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2వ పేజిలో..



## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు

**వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ**

హైదరాబాద్,డిసెంబర్9 ( (అక్షరం న్యూస్)

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

- మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
- ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్

హైదరాబాద్,డిసెంబర్9( (అక్షరం న్యూస్)

తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా

మిగతా 2వ పేజిలో..

## రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

- ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి రాజ్యాంగ వ్యవస్థలు
- సర్‌పై చర్చలో రాహుల్ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,డిసెంబర్9 (అక్షరం న్యూస్)

రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై మంగళవారం నాడు లోక్‌సభలో జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదని, అన్ని వ్యవస్థలపైనా ఆధిపత్యం చూపుతున్నారని విమర్శించారు. ఎన్నికల వ్యవస్థను సైతం ఆర్ఎస్ఎస్ తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపించారు. ఇప్పటికే దేశంలోని విద్యావ్యవస్థను మార్చేశారని, దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యతిరేకులను ప్రభుత్వం

మిగతా 2వ పేజిలో..

## ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

- ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం
- ఇండిగో సంక్షోభంపై మంత్రి రామ్మోహన్ దృష్టి
- ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాల తరలింపు
- కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం




న్యూఢిల్లీ,డిసెంబర్9((అక్షరం న్యూస్)

ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివరి?ంచిన ఆయన,

మిగతా 2వ పేజిలో..

## నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

- మా వల్లే వందేమాతరానికి అన్యాయం
- కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు
- ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్
- లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి



న్యూఢిల్లీ,డిసెంబర్9((అక్షరం న్యూస్)

లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందఠరేగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?" అంటూ వారిపై విరుచుకుపడ్డారు. "ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!" అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది. సోమవారం లోక్‌సభలో 'వందేమాతరం' అంశంపై చర్చ జరిగింది. ఈ సందఠరేగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన 'వందేమాతరం'ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు

మిగతా 2వ పేజిలో..

# ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

➤ మొదటి పేజీ తరువాయి

ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో చిక్కుకుంది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. తీరుతో ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండిగో విమానాలు రద్దయ్యాయి.. అయితే.. కొన్ని విమానాలు మాత్రం ఆలస్యంగా నడుస్తున్నాయి.. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు గోవా, అహ్మదాబాద్‌లో సర్వీసులు రద్దయ్యాయి.. సాంకేతికలోపం, సిబ్బంది కొరతతో విమానసేవల్లో సమస్యలు మొదలయ్యాయి.. ఈ క్రమంలో ఇండిగో ఫ్లైట్స్ క్యాన్సిలేషన్స్ ఎఫెక్ట్ పెళ్లిళ్లు, శుభకార్యాలపై కూడా పడుతోంది.. ఓచోట కొత్త జంట వాళ్ల రిసెప్షన్‌కి వాళ్లే వెళ్లలేకపోతే.. మరోచోట పెళ్లికొడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఇరుక్కుపోయాడు.. ఈ వారం ఇండిగో విమానాల రద్దు కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు, అయితే ఈ అంతరాయం ముఖ్యంగా వధూవరులను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక జంట వీడియో కాల్ ద్వారా తమ వివాహ రిసెప్షన్‌కు జరుపుకుంటే.. మరికొందరు వివాహ వేడుకలను రద్దు చేసుకోడానికి రెడీ అయ్యారు. కొందరైతే పెళ్లి వాయిదా వేయడం ఇష్టం లేక ఖరీదైన చార్టర్ ఫ్లైట్‌ను బుక్ చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ యువకుడు తన వెడ్డింగ్ కార్డును చూపిస్తూ..ఎయిర్‌లైన్స్ సమస్య కారణంగా నా పెళ్లికి నేను హాజరుకాలేకపోతున్నాను అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ..ఇది నా స్వంత పెళ్లి.. కానీ నేను వెళ్లలేకపోతున్నాను..ఏం చేయాలి యార్ అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. ఓ యూజర్ ..అతను త్వరగా వివాహం చేసుకోవాలని, అతని సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమవ్వాలని, విమానాశ్రయాలలో చిక్కుకున్న ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను అంటూ స్పందించారు.

## వ్యక్తిగత వైరమే టారీఫ్ పెంపుకు కారణం

- రష్యా చమురు కొనుగోళ్లు కారణం కాదు
- ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

న్యూఢిల్లీ,డిసెంబర్9 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు కేవలం ఒక సాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్ లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారం చేసుకున్నారు. ఈ ప్రచారానికి పాక్ వంతపాడగా.. భారత్ మాత్రం ఎప్పటికప్పుడు ఖండించింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయపడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోదీ పలు సందరాల్లో స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా సహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్ పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారీఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందని చెప్పారు. పాకిస్థాన్ పై 19 శాతం టారీఫ్ లు విధించిన ట్రంప్.. భారత్ పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు. తాజాగా హంగేరీలో విక్టర్ ఓర్బన్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ మినహాయింపు ఇవ్వటాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

## తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

➤ మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.రాష్టం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పన లో పాలుపంచుకున్నారు.అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి మూడు-జోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశిరచింది. 2047 నాటికి జాతీయ జీఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

## అమెరికాలో బిజీగా మంత్రి లోకేశ్

అమరావతి,డిసెంబర్9 అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశ మయ్యారు. అమరావతిలో డిజైన్ / ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

## సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

### పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన

హైదరాబాద్,డిసెంబర్9 నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మ ృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దురటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు
## సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు

➤ మొదటి పేజీ తరువాయి

తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించుకోవడం సంతోషకరం అన్నారు. ÷ాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు.2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని సిఎం ప్రకటించారు.

## తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్ఎస్‌సీ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టీడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు.

## జపాన్‌లో భారీ భూకంపం..

➤ మొదటి పేజీ తరువాయి

ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీకృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహోలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

## తెలంగాణలో చలి పంజా..

➤ మొదటి పేజీ తరువాయి

అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ో?గ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉష్ో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష‘ ఉష్ో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉష్ో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

## స్కూళ్లకు 6 రోజుల సెలవు

➤ మొదటి పేజీ తరువాయి

ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందఠరేగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర?యం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

➤ మొదటి పేజీ తరువాయి

కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి ద ృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

## రాజ్యాంగాన్ని గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

➤ మొదటి పేజీ తరువాయి

టా÷-గ్గ÷ట్ చేస్తోందని ఆరోపించారు.ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఈసీని వాడుకుంటున్నారని, క్షేత్ర స్థాయిలో ఎన్నికల సంస్కరణలు అమలు కావడం లేదని రాహుల్ ఆరోపించారు. ఈసీ నియామకంలో మోదీ, అమిత్‌షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషనర్లకు మోదీ, అమిత్‌షా బహుమతులిస్తున్నారని, సీబీఐ, ఈడీలను ప్రభుత్వం తన గుప్పిట్లో ఉంచుకుందని ఆరోపణలు గుప్పించారు. కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని, తాను నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, పూర్తి ఆధారాలతోనే మాట్లాడుతున్నానని చెప్పారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రం గొప్పలు చెప్పుకుంటోందని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హరియాణాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సీసీ ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని, ఫేక్ ఓట్లపై ఈసీ క్లారిటీ ఇవ్వలేదని చెప్పారు. తాను అడిగిన ప్రశ్నలకు ఇప్పటికీ ఈసీ సమాధానం ఇవ్వలేదని అన్నారు.

# అభివృద్ధి సంక్షేమం చూసి ఓటేయండి.. ఎమ్మెల్యే విజయ్



కాల్వ శ్రీరాంపూర్ / పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 9/ అక్షరం న్యూస్:అభివృద్ధి సంక్షేమ చూసి ఓటేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సూచించారు పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంగారి రమేష్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలన్నారు గ్రామ సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు రాష్ట్రంలో ఇంక మూడెండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ఎమ్మెల్యేగా తాను ఉంటానని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు కాల్వ శ్రీరాంపూర్ నుండి పొత్కపల్లికి 25 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టామని గ్రామాల్లో 3 నుండి 4 నెలలలో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తవుతుందని మండల కేంద్రంలో ఓపెన్ జిమ్, ప్రభుత్వాసుపత్రిలో 50 పడకలు, రోడ్లు,డ్రైనేజీలు,నీటి సమస్య పరిష్కరిస్తామని వచ్చే ఫిబ్రవరి నెల లోపు 240 మంది నిరుపేదలకు నూటికి నూరు శాతం ఇల్లు ఇచ్చే బాధ్యత నాది అన్నారు డిసెంబర్ 11న సర్పంచి ఎన్నికల్లో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి బంగారు రమేష్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గోపగోని సారయ్య గౌడ్, మండల కమిటీ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజమల్లు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, యువజన సంఘం మండల అధ్యక్షులు శివరామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎనగంటి రవి, రామచంద్రం, మాజీ ఎంపిటిసి పొట్టాల మొండయ్య మరియు నాయకులు గోలి సుధాకర్, రానవేన క్రాంతి కుమార్,పోటాల నరసయ్య మద్దుల నరేష్, మోటం ట్టం రాజశేఖర్, బొబ్బిలి శ్రీనివాస్, సొన్నాయిటెంకం ప్రేమ్ సాగర్, దారంగుల నరేందర్, తాండ్ర గోవర్ధన్,బట్టల రాకేష్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో బిజెపి మండల అధ్యక్షులు



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా /డిసెంబర్ 9/ అక్షరం న్యూస్:

పంచాయితీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నరాత్ పల్లి గ్రామపంచాయతీ బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఒద్దు లక్ష్మణ్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారం నిర్వహించారు డిసెంబర్ 11న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తు కు ఓటు వేసి లక్ష్మణ్ ని గెలిపించాలని అభ్యర్థులను కోరారు ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్ర నాయకులు ఈర్ల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్, మండల కార్యదర్శి, మండల ఉపాధ్యక్షులు పిల్లల మర్రి రాములు, పంజాల సతీష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు దాసరి ఆకాష్ , బీజేపి నాయకులు ఉయ్యాల నరేష్, పోగుల శ్రీనివాస్, దాసరి కృష్ణ సముద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలే లక్ష్యం పెద్దపల్లి జోన్ పోలీస్ సిద్ధం

- **పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**




పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 09 అక్షరం న్యూస్‌బీ

మొదటి విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మంథని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం రామగిరి లలో పోలింగ్ సామగ్రి పంపిణీ చేపట్టనున్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి సరఫరా అయ్యే బ్యాలట్ బాక్సులు, సీల్ మెటీరియల్, స్టేషనరీ, సెక్యూరిటీ కవర్ తదితర అంశాలపై అధికారులు వివరాలు ఇవ్వగా, డీసీపీ పలు సూచనలు చేశారు. ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సమయంలో ఎలాంటి గందరగోళం లేకుండా పోలీసులు, రేవెన్యూ శాఖ పరస్పర సమన్వయంతో పనిచేయాలంటూ డీసీపీ ఆదేశించారు. పోలింగ్ మెటీరియల్ అందజేతలో, పోలింగ్ కేంద్రాలకు చేరడానికి ఏ ప్రాంతానికి ఎంత సమయం పడుతుందో ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిదంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద 24 గంటల నిఘా, పోలీసు పికెట్, సీసీ కెమెరా పర్యవేక్షణ ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను లోనికి రానివ్వకూడదనీ, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నిష్పాక్షిక, ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి పోలీసులు పూర్తిగా సిద్ధంగా ఉన్నారనీ ప్రజలు, అభ్యర్థులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పోలీస్ వారికీ సహకరించాలి అని డీసీపీ పిలుపునిచ్చారు డిసిపి వెంట మంథని సీఐ బి. రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని ఎస్ ఐ రమేష్, రామగిరి ఎస్ ఐ శ్రీనివాస్, కమాన్ పూర్ ఎస్ ఐ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ పౌరులను , తల్లిదండ్రులను గౌరవించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత



- **శిరిడి సాయి వృద్ధాశ్రమంను సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి : ఎం. రాజేందర్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ డిసెంబర్ 09 /అక్షరం న్యూస్: వృద్ధ పౌరులను , తల్లిదండ్రులను రక్షించడం , గౌరవించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ పేర్కొన్నారు.

సుజాతనగర్ మండలం పాత అంజనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటైన శిరిడి సాయి వృద్దాశ్రమమును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మంగళవారం సందర్శించి, వృద్ధులకు గౌరవం మరియు చట్టపరమైన రక్షణ అవసరమని ,2007 తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం గురించి కూడా ప్రస్తావించారు. ఆశ్రమం నిర్వహణ పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిర్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, ఆశ్రమం నిర్వాహకులు రాఘవరావు, సీనియర్ సిటిజన్స్ కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ కొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి తావులేని సిపిఐ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

- **సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 09:కంచన పల్లిలో అవినీతికి తావులేని సిపిఐ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసుల డానియల్ ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం చివరి రోజున మంగళవా రం మండలం లోని కంచనపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ భారీ ర్యాలీ ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా జన గామ జిల్లా సిపిఐ పార్టీ కార్య దర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజా సమస్యలు తీరాలన్న, గ్రామం అభివృద్ధి చెందాలన్నా,అవినీతి లేని పాలన ప్రజలకు అందలన్నా కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమని అయన పేర్కొన్నారు.నిత్యం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి,గ్రామ అభివృద్ధికి పాటుపడే నాయకుడు సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పసుల దానియేలును ప్రజలు ఆదరించి గెలిపించాలని అయన ప్రజల్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు ఆది సాయన్న, పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి,సిపిఐ పార్టీ మండల సహయ కార్యదర్శి కందుకూరు మల్లేశం,నాయకులు తుడి శీను,తుడి రేణు బాబు, వేల్పుల ప్రవీణ్,గణేష్,భాషాపాక లత, నాల్కపల్లి దయాకర్,సుద్దాల శ్రీకాంత్,గొంగల వెంకటయ్య, గుండె సుధాకర్,పసుల మల్లేష్, శ్రీమాన్,కరుణాకర్, గుండె సుధాకర్,గుండె మహేందర్, విజయ, వేల్పుల ప్రవీణ్,ముప్పిడి ఎల్లయ్య,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డ కాలేజ్ ఫీజుకు లక్ష యాభై వేలు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ దక్కించుకొని ఆర్థికంగా సాయం కోసం ఎదురుచూస్తున్న ఒక దళిత బిడ్డ సౌజన్య కు కాలేజీ ఫీ కోసం లక్ష యాభై వేల రూపాయలు (1,50,000/-) బిఆర్ఎస్ నేత వ్యాల్ల హరీష్ రెడ్డి సహాయం అందించారు.ఈ సందర్భంగా హరీష్ రావు ఎంబిబిఎస్ విద్యార్థిని సౌజన్య కి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఎటువంటి అవసరం ఉన్న సిద్దిపేటలోని తన ఆఫీసులో సంప్రదించమని తెలుపుతూ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. ఆర్థిక సహాయం చేసిన హరీష్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేషన్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ , సీనియర్ నాయకులు అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

## ట్రైబల్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించిన భారీ.లక్ష్మణ్ గ్రంథాలయానికి ఫ్యాన్లు వితరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 09/ అక్షరం న్యూస్:

జిల్లా కేంద్ర గ్రంథాలయం కొత్తగూడెం నందు గత రెండు సంవత్సరాలుగా చదివి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీస్ ట్రైబల్ డిపార్ట్మెంట్ నందు భారీ. లక్ష్మణ్ ఉద్యోగం సాధించిన సందర్భంగా మంగళవారం గ్రంథాలయంలో సుమారు ఎనిమిది వేల విలువచేసే స్టాండ్ ఫ్యాన్లను తన సతీమణి చైతన్య ద్వారా గ్రంథాలయానికి అందజేశారు. గ్రంథాలయాలు నిరుపేద కుటుంబ విద్యార్థులకు దేవాలయాల వంటివని, గ్రంథాలయము తనకి జీవితాన్ని ఇచ్చిందని, తనలాంటి నిరుపేద కుటుంబంలో చదివి ఇంత ఉద్యోగం సంపాదించడానికి గ్రంథపాలకురాలు ఎంతగానో సహాయపడినారని తెలిపారు. తనలాగా ఎంతోమంది ఆదర్శంగా నిలవాలని గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలను పొందాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ ఉద్దేశించి వినయ విధేయతలు కలిగి చదువుకున్న ఏకాగ్రతతో చదివి ఒక లక్ష్యంగా ఎంచుకొని మంచి జాబ్ సంపాదించుకోవడం చాలా అదృష్టమని, కష్టపడి చదివిన వారికి తప్పనిసరిగా ఉన్నత స్థానంలో ఉంటారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, లక్ష్మణ్ సతీమణి చైతన్య ,గ్రంథాలయ సభ్యులు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ వివాదం

- **ఎస్సీ నుంచి క్రిస్టియన్‌గా మారిన వ్యక్తి నామినేషన్‌పై అభ్యంతరం**



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా, ఓదెల మండలం, కొలనూరు గ్రామ సర్పంచ్ స్థానానికి సంబంధించిన రిజర్వేషన్ వివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. ఎస్సీ రిజర్వేషన్ కేటాయించిన ఈ స్థానంలో ఎస్సీ మాదిగ వర్గం నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి ఎస్సీ సర్టిఫికెట్‌తో నామినేషన్ దాఖలు చేయడంపై గ్రామస్థుడు శంకరయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో కొరనూరు గ్రామానికి చెందిన శంకరయ్య తెలిపిన వివరాల ప్రకారం, పల్లె కనకయ్య అనే వ్యక్తి ఎస్సీ మాదిగ వర్గానికి చెందినప్పటికీ మతం మార్చుకుని క్రిస్టియన్‌గా ఉన్నారు. అయినప్పటికీ ఆయన ఎస్సీ మాదిగ సర్టిఫికెట్‌ను ఉపయోగించి సర్పంచ్ పదవికి నామినేషన్ వేశారని ఆరోపించారు. ఈ అక్రమాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ వివరాలను ఆర్డీఓ మరియు ఎంఆర్ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు శంకరయ్య పేర్కొన్నారు. క్రిస్టియన్‌గా మారి ఉన్నప్పటికీ ఎస్సీ సర్టిఫికెట్‌తో పోటీకి దిగడం నిబంధనలకు విరుద్ధమని, అధికారులు తక్షణమే ఈ సర్టిఫికెట్‌ను పరిశీలించి ఆయన నామినేషన్ను రద్దు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన రామగుండం ఎమ్మెల్యే





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ రైజింగ్ అన్‌స్టాపబుల్ ఎ గ్లోబల్ సమ్మిట్ 2025 లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంగళవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్స్, ఇన్నోవేషన్, ఇండస్ట్రియల్ ఎక్స్‌పాన్షన్, టెక్నాలజీ కోలాబరేషన్స్ వంటి కీలక అంశాలపై వివిధ దేశాల నిపుణులు, పారిశ్రామిక వేత్తలు, ఇన్వెస్టర్లతో చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి రామగుండం గోదావరిఖని ప్రాంతాల్లో పెట్టుబడులకు అనుకూల అవకాశాలను వివరించారు.

# కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం





- డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. విజయ్ దివస్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలవేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసీఆర్ అంటే పోరాటమని కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందన్నారు. కేసీఆర్ గారు దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజునీ నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నామని నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదన్నారు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదని తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవన్నారు. నిమ్స్‌లో కేసీఆర్ గారు 11 రోజులు ఆమరణ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేది కాదన్నారు. ఈ కార్యక్రమాల్లో మూల విజయ రెడ్డి, పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణ వేణీ గాధం విజయ, బాదే అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్ర వెంకటేష్, నారాయణదాసు మారుతి దొమ్మెటీ వాసు చల్లా రవీందర్ రెడ్డి పిల్లి రమేష్ మేడి సదానందం ఆర్శనపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ నీరటీ శ్రీనివాస్ కోడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ బాలరాజు గుంపుల లక్ష్మి గుర్రం పద్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్ 150 మంది యూకేజీ పిల్లలు ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ స్థానిక వీర్ల పల్లె లో గల ఈశ్వర కృప వృద్ధాశ్రమానికి కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్, సెంటనెరీ కాలనీ యూకేజీ పిల్లలు సుమారు150 మంది ఈశ్వర కృప వృద్ధాశ్రమాన్ని కరస్పాండెంట్ సిహెచ్. తిరుపతి రెడ్డి మరియు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు . చిన్నారులు ఆశ్రమ వాతావరణాన్ని ఆస్వాదించడమే కాకుండా ఆశ్రమంలో ఉన్న వృద్ధులలో తమ నానమ్మ మరియు తాతయ్యలను చూసుకొని వారితో మమేకం కావడం జరిగినది. అంతేకాకుండా ఆశ్రమ ఆవరణలో ఉన్న గోషాలను మరియు ఇతర పెంపుడు జంతువులను చూసిన విద్యార్థులు ఆనందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షులు పీ టీ స్వామి మాట్లాడుతూ..... కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పారిశ్రామిక ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేస్తున్న ప్రయత్నాన్ని కొనియాడుతూ పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి కృషి చేస్తున్న కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి కృషిని అభినందించారు పాఠశాల కరస్పాండెంట్ వృద్ధాశ్రమం కొరకై విద్యార్థులచే సేకరించబడిన 10,000/- రూపాయల విరాళాన్ని రూపంలో ఆశ్రమానికి అందించడంతోపాటు ఆశ్రమ వాసులకు భోజన కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ డైరెక్టర్లు జి.సత్తయ్య, ఎల్ మాధవ రెడ్డి,మరియు ఆశ్రమ సలహాదారు సీతారాం రెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు బి ప్రశాంతి,మంజుల, సంధ్య, అనిత, స్రవంతి, స్వాతి, అనూష, మౌనిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దంపేట గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారం ఉమ్మడి అభ్యర్థిగా తుల్ల రాజేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సీపీ? ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా%-%సీపీ? ఎంఎల్ నూతన ప్రజాస్వామ్య పార్టీల ఉమ్మడి అభ్యర్థి తుల్ల రాజేష్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీ? ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మరియు అభ్యర్థి తుల్ల రాజేష్ పాల్గొన్నారు.
నాయకులు మాట్లాడుతూ పెద్దంపేట గ్రామం విప్లవోద్యమాలకు కేంద్రంగా నిలిచి రెండు సార్లు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు అందుకున్న విషయాన్ని ప్రస్తావించారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి అవసరాలపై ప్రజలతో మాట్లాడారు.
ప్రచారంలో వార్డు అభ్యర్థులు తుల్ల శంకర్, నస్పూరి లక్ష్మి, పెంద్యాల ఓదెలు, మార్త రాములు, ఆడెపు శంకర్ పాల్గొన్నారు. అలాగే పార్టీ జిల్లా నాయకులు ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, పుల్లూరి నాగభూషణం, ఇనుగాల రాజేశ్వర్, మార్త రాధ, అరుణోదయ నాయకులు రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సోనియాగాంధీ గారి 79 వ జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏఐసిసి అగ్రనేత తెలంగాణ ప్రదాత శ్రీమతి సోనియా గాంధీ 79 వ జన్మదినాన్ని పురస్కరించుకొని గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం బొంతల రాజేష్ కొలిపాక సుజాత మాట్లాడుతూ... సోనియాగాంధీ రాజకీయ జీవితంలో 22 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సేవలు అందించిన సోనియా గాంధీ లౌకిక వాదానికి కట్టుబడుతూ నెహ్రూ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ వారసత్వాన్ని కొనసాగించారు ప్రధానమంత్రి కావాలనే యావత్ దేశం కాంగ్రెస్ పార్టీ కోరిన సోనియా గాంధీ సున్నితంగా తిరస్కరించారు దేశ అభివృద్ధికి సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడానికి ఎంతోకృషి చేశారు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టారు ప్రజాసేవ పట్ల ఆమె చూపించిన నిబద్ధత దేశ సమగ్రత కోసం తీసుకున్న నిర్ణయాన్ని బలహీన వర్గాల సాధికారత కోసం చేసిన కృషి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాల్వ లింగస్వామి, కొలిపాక సుజాత మల్లయ్య, ముస్తఫా, గట్ల రమేష్, తానపర్తి గోపాల్ రావు, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, యుగంధర్,అనుమ సత్యనారాయణ, సింహాచలం, చుక్కల శ్రీనివాస్, ఆడెపు రవి, గుండేటి శంకర్, సాంబమూర్తి, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణు, మాలం మధు, బాబుమియా, కుంట సది, సత్య ప్రసాద్, నజీముద్దీన్, గడ్డం శ్రీనివాస్, దాసరి విజయ్, గజ బింకర్ బాబు, చొప్పరి శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి,అల్లి శంకర్, గఫూర్, టైలర్ సత్తి, ఇండ్ల ఓదెలు, బొంతల లచ్చన్న, రవి యాదవ్, గుడికందుల రవి, బందే భూషణ్ గౌడ్, నేరెళ్ల రమేష్, సమ్మెట స్వప్న ఆంజనేయులు తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామ స్వరాజ్యం వస్తుంది..

- గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ..మల్లి బాబు యాదవ్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 9 /వైరా (అక్షరంన్యూస్)
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం ప్రారంభమైంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ 12వ వార్డు ధరావత్ లాలు, 7వ వార్డు మేకల మల్లికార్జునరావు, 9వ వార్డు ధనియాకుల బేబీ, ఎనిమిదవ వార్డు ధనియాకుల మాధవరావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, గ్రామాలలో ఉచిత కరెంటు సదుపాయం, రైతుబంధు లాంటి పథకాలను ప్రభుత్వం ఎంత నష్టాలలో ఉన్నప్పటికీ పేద ప్రజలకు పథకాలను అమలు చేస్తున్నారు. మనం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు మాత్రమే గ్రామంలో అభివృద్ధి జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నుంచి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ శీలం పుల్లయ్య, పాటిబండ ప్రసాదు, షేక్ రబ్బానీ పాషా,దొడ్ల వేణు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, ఉప్పుగండ్ల వీరభద్రం జన్నారపు లింగయ్య, అంబడిపూడి అప్పయ్య ధరావత్ సేవలాల్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ధరావత్ హరిచంద్ర, బత్తుల ఉపేందర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, కొమినేని శ్రీను ధరావత్ రవి, నరేష్ సొట్టు, చల్ల హరి చల్ల మల్లయ్య, బానోత్ రామచంద్ర, ధరావత్ విన్ని బాబు, దూగుంట్ల వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోసోనియా గాంధీ జన్మదిన వేడుకలు..


ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 9/తల్లాడ (అక్షరంన్యూస్)
తల్లాడ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ శ్రీమతి సోనియా గాంధీ ని ఉద్దేశించి మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క కలను నెరవేర్చిన తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ అని వారు ప్రేమ మూర్తి ,ఆదర్శ నాయకురాలు సోనియా గాంధీ పేరు ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సోనియా గాంధీ పేరు సువర్ణాక్షర లిఖితం. ఆ అమృతమూర్తి ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలను జరుపుకోవాలని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుకుంటూ వారి యొక్క సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, దుండేటి వీరారెడ్డి, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, కోడూరు రాము, తాటి నరసింహారావు, వెంకట్, కటికి ప్రసాద్ కెపి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంతో ముదిరాజుల ప్రభంజనం

- **ఆదర్శప్రాయంగా పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామం**

ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 09(అక్షరం న్యూస్)

పెద్దపల్లి జిల్లా లోనే చరిత్రను తిరగరాసిన గ్రామం పిట్టల ఎల్లయ్యపల్లె ఆ గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా 8 వార్డులు సర్పంచ్ పదవులకు ఏకగ్రీవ తీర్మానాలతో ఎన్నుకోవడం సెన్సేషనల్ గా మారింది. ఇలాంటి గ్రామం మొత్తం పాలక మండలి నీ . చేయడం ఇదే మొదటి సారి ఇంత గొప్ప నిర?యం తీసుకున్న. గ్రామ ప్రజలు స్థానిక నాయకులకు ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని కల్పించేది ఇదే ఉత్సవం మిగతా గ్రామాలు చూపించాలని మన ఊరు కోరుతున్నారు ఏకగ్రీవం అయినా అభ్యర్థుల పేర్లు సర్పంచ్ గా. ముదిరాజ్ ముద్దుబిడ్డ పిట్టల రవికుమార్ ముదిరాజ్ 5వ వార్డ్ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన పిండం శ్రీకాంత్ ముదిరాజును ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు 1 వార్డు తూడి అహల్య ముదిరాజ్ 2వ వార్డు బండి రాజు కుమార్. ముదిరాజ్ 3 వ కనుకుంట్ల శ్రీనివాస్. ముదిరాజ్ 4 వ పిట్టల నవీన్ ముదిరాజ్ 5 పెండెం శ్రీకాంత్ ఉపసర్పంచ్ 6వ రాయి ళ్ల సుస్మిత ముదిరాజ్ 7వ పిట్టల శారద 8.వ కందుల వనిత పటేల్ సామాజిక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నన్ను ఆదరించి మా పాలకవర్గాన్ని. ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు మా ఎన్నిక సహకరించిన గ్రామ పుర ప్రముఖులకు మహిళలకు సోదరిమణులకు నాయకులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామాన్ని ఓదెల మండలంలోని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ తప్పకుండా గ్రామాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్ది జిల్లాలోనే ఒక నెంబర్ వన్ గ్రామంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.






# బోనీ కొట్టిన కాంగ్రెస్ పార్టీ..

- **పెద్దపల్లి నియోజకవర్గంలో ఆరుగురు సర్పంచులు ఏకగ్రీవం..**
- **కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులనే ఎన్నుకోండి..**
- **ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గడప గడపకు చేరేందుకు గాను పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులనే గెలిపించాలి..**
- **పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 9 అక్షరం న్యూస్‌బీ

పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆరు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సుల్తానాబాద్ మండలం లోని నారాయణరావుపల్లి సర్పంచ్ గా నామని రాజిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ గా కొత్తూరి స్వరూప, రాముని‌పల్లి సర్పంచ్ గా సబ్బని అనసూయ, పెద్దపల్లి మండలం రాంపల్లి సర్పంచ్ గా కనపర్తి సంపత్ రావు, ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి సర్పంచ్ గా పిట్టల రవీందర్ మరియు ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామ సర్పంచ్ గా మద్దెల రమాదేవి గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారందరికీ మంగళవారం రోజున సుల్తానాబాద్ యశోద నరహరి ఫంక్షన్ హాల్లో వారికి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు....ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే సర్పంచులను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఎన్నుకుంటే మరింత అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరువ అవుతుందని చెప్పారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వివిధ పక్షాలకు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. శాంతియుత, సమైక్య నినాదానికి సర్పంచులు ఏకగ్రీవ ఎన్నికలు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే సిపిఐ అభ్యర్థులకు గెలుపుకు బలం

- **సమిష్టి కృషితో సిపిఐ అభ్యర్థులను గెలిపించుకుందాం**
- **ఇంటింటి ప్రచారంలో సిపిఐ, మిత్రపక్షాలు భాగస్వామ్యం కావాలి సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్ కె సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్ 09/అక్షరం న్యూస్: సమిష్టి కృషితో నియోజకవర్గంలో సిపిఐ, మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధిని మరింత ముందుకు తీసుకుపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన శ్రీనగర్ కాలనీ గ్రామపంచాయతి సర్పంచి, వార్డు అభ్యర్థులు, ముఖ్య నాయకుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. సర్పంచి అభ్యర్థిని పోలుబోయిన సౌజన్యకు పార్టీ కండువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా శ్రీనగర్ ప్రాంతానికి చెందిన పోలుబోయిన సంపత్, పాయం మాధవి, నగేష్, రవి, సురేందర్, సరళ, నరేందర్ తదితరులకు ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని కృషితో నియోజకవర్గంలో జరిగిన అభివృద్దే సిపిఐ అభ్యర్థులకు బలమని, జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయాన్ని సులభతరం చేసుకోవాలని సూచించారు. ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ప్రజలకోసం అనునిత్యం శ్రమించే సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లపోతు సాయి, లగడపాటి రమేష్ చాంద్, వెంకటేశ్వర్లు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



### సిపిఐకి రెండు సర్పంచి స్థానాలు ఏకగ్రీవం

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సర్పంచి స్తానంతో పాటు లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి గ్రామపంచాయతి సర్పంచి స్తానంలో సిపిఐ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా ఏకగ్రీవమయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఈ రెండు పంచాయతీల్లో ప్రత్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో రెండు సర్పంచి స్తనాలు సిపిఐ కైవసం చేసుకుంది. 2 ఇంక్లైన్ గ్రామపంచాయతి నుంచి గుగులోత్ అరుణ, అనిశెట్టిపల్లి గ్రామపంచాయతి నుంచి కొర్సా వీరబాబు సర్పంచులుగా ఎన్నికయ్యారు. 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలోని 8 వార్డు సభ్యులు సైతం సిపిఐకి ఏకగ్రీవమయ్యాయి. వీరికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవు

- **కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలి రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ : కొత్వాల**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ డిసెంబర్ 09/ అక్షరం న్యూస్: సర్పంచ్ ఎన్నికల్లో పాల్వంచ మండలంలో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్పష్టం చేసారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో పాల్వంచ మండల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి పొత్తులు లేకుండా స్వంతంగా పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ఫోటోలు కానీ, పార్టీ వ్యక్తులను ప్రచారంలో వాడుకుంటే కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని కొత్వాల హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసే పంచాయతీల్లో రెబల్ అభ్యర్థులు ఎవరైనా పోటీలో ఉంటే వారిపై అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, వాసమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, భాషబోయిన అశోక్, కీసర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైన గంగారపు రాజయ్య



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 09/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలం పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన గంగారపు రాజయ్య (అసిస్టెంట్ లైన్మెన్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మను ఉత్తరాలు జారీ చేశారు. జాతీయ అవార్డును ఈనెల 12 13 వ తేదీలలో ఢిల్లీలో జరిగే నాలుగో జాతీయ మహాసభలో దళిత రచయితల జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్పీ సుమనాక్షర్ చేతుల మీదుగా అందివ్వనట్లు గంగారపు రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ జాతీయస్థాయిలో దళిత ఫెలోషిప్ అవార్డుకు ఎంపికైనందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు.

## సోనియాగాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

- **కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్**
- **ఘనంగా సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు**


పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 09 అక్షరం న్యూస్



పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీమతి సోనియాగాంధీ 79వ జన్మదిన పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ హాజరై ఈ సందర్భంగా వారు మరియు సురేష్ గౌడ్ బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుగా సుదీర్ఘకాలంగా పనిచేశారు అంతేకాకుండా యూపీఏ ప్రభుత్వంలో రెండుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన ఆ పదవిని తృణపాయంగా వదులుకున్నారని మన్మోహన్ సింగుని ప్రధానిగా చేసి భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత ఆమెకే దక్కిందని దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ ఆశలను ముందుకు తీసుకుపోతూ అదే బాటలో రాహుల్ గాంధీని భారత్ జూడో యాత్ర ను కొనసాగించి దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించి తెలంగాణ ఇచ్చిన దేవతగా నిలిచారన్నారు తెలంగాణలో ప్రజాపాలనలో భాగంగా తెలంగాణ ప్రజలు ఎంతో అభివృద్ధి వైపు తీసుకపోతు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా లక్ష ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇదే అని అన్నారు తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకుపోతున్న ఘనత రేవంత్ రెడ్డి దక్కుతుందని వారు కొనియాడారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని సోనియాగాంధీకి బర్త్డే గిఫ్ట్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఎంతో సంకల్పంతో ఉన్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్ తుమ్మల సుభాష్ రావు అమ్రేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర భూపతి నక్క సతీష్ సంతోష్ మానుపాటి రవి నల్లాల సురేష్ ఫయాజ్ మరియు మైనార్టీ నాయకులు నదీమ్ హకీమ్ ఫిరోజ్ ఖాన్ పసి మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# వనమా... అని పిలిస్తే.... నేనున్నానంటూ పలికి ప్రజలకు సేవ చేసా





- బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం మాజీ మంత్రి వనమా విస్తృత ప్రచారం
- ప్రతి గ్రామంలో రహదారులు, మంచినీరు, విద్యుత్తు, సౌకర్యాలు , పేదలందరికీ పక్కా గృహాలు ఇప్పించా
- సింగరేణి ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేశా మాజీమంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి : వనమా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ డిసెంబర్ 09 /అక్షరం న్యూస్: సింగరేణి ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల అభివ ృద్ధికి క ృషి చేశానని మాజీమంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల బరిలో నిలిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కాంక్షిస్తూ మాజీ మంత్రి వనమా విస్త ృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం చుంచుపల్లి మండల పరిధిలోని త్రీ ఇంక్లైన్, ఫోర్ ఇంక్లైన్, రుద్రంపూర్, ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న వనమా ను ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో మహిళలు, యువకులు డాన్సులు వేసుకుంటూ ఎదురేగి స్వాగతం పలికారు. ప్రత్యేక వాహనంపై నిలుచుని మాజీ మంత్రి వనమా ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందరరేగా వనమా వెంకటేశ్వర మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు అందించిన సహకారంతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, రాష్ట్ర మంత్రిగా పనిచేశానని నియోజకవర్గ ప్రజలను తాను ఎప్పుడు మరువలేనన్నారు. వనమా... అని పిలిస్తే....తానున్నానంటూ ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరిగిందన్నారు. అయితే గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన తాను గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసు నని అందుకే గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. సింగరేణి ప్రాంతాల్లో నివాసముంటున్న ఇల్లు లేని ప్రజలకు ఎంతోమందికి ఇల్లు నిర్మాణం చేయించి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో క్రీడాస్థలాలు, ప్రత్యేకించి స్మశాన వాటికల నిర్మాణాలు వాటిలో సౌకర్యాలు కల్పన కూడా చేయించడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రిగా కేటీఆర్ ల సహకారంతో నియోజకవర్గంలో ఎంతగానో అభివ ృద్ధి చేశానన్నారు. ఒకానొక దశలో సింగరేణి కొత్తగూడెం మీడియాలో ఫైవ్ ఇంక్లైన్ బొగ్గు గని మూత పడిపోతుందని యాజమాన్యం ప్రకటించడమే కాకుండా ఆ బొగ్గు గనులలో పని చేస్తున్న కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తున్న సందరరేలో తాను అడ్డుకున్న విషయాన్ని కూడా ఈ సందరరేగా గుర్తు చేశారు. యాజమాన్యం కళ్ళు తెరిపించేందుకు ఆమరణ నిరాహార దీక్ష కూడా నిర్వహించాననీ అన్నారు. నియోజకవర్గ అభివ ృద్ధి కోసం చేసిన క ృషిని ముఖ్యంగా గ్రామీణ ప్రజలు మర్చిపోలేరన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతాల్లోని కార్మిక వార్డుల్లో విస్తరించి ఉన్న గ్రామపంచాయతీలో ఎన్నికల బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థుల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో వనమా రాఘవేంద్రరావు, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు బట్టు మంజుల, సింధు తపస్వి, ఆంగోత్ శివ, గౌతమ్ పూర్ శ్రీకాంత్, యాకయ్య, కన్ని ,కరాటే శీను, రామంచ శ్రీను, నాగమణి ,పొందుగల శ్రీధర్, గుమ్మడి సాగర్ ,కొయ్యాడ శీను, రామవరం సురేందర్, ఆవునూరు చంద్రయ్య ,మజీద్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యావంతులతోనే గ్రామ అభివృద్ధి

- సర్పంచ్ అభ్యర్థి జూకంటి శిరీష



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 9 అక్షరం న్యూస్:స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ గా విద్యావంతులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని కాల్వ శ్రీరాంపూర్ బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జూకంటి శిరీష తెలిపారు మంగళవారం మండల కేంద్రంలో రోజువారీగా ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలను కలుసుకున్నారు గ్రామ పంచాయతీలో మురుగు కాలువల నిర్మాణం మంచినీటి సమస్యలు వంటి కీలక సమస్యలను తీసుకొని పరిష్కరిస్తానని జూకంటి శిరీష హామీ ఇచ్చారు ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామ సేవలో శక్తివంచన లేకుండా పనిచేస్తానని ప్రజలకు వివరించారు డిసెంబర్ 11న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుదాటి కర్ణాకర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదాసి చంద్రు, బిఆర్ఎస్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, దండి అజయ్ కుమార్, అనిల్, జక్కన బోయిన కనుకయ్య, సంతోష్, కల్వల శ్రీనివాస్ గంగదారి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## 1064 టోల్ ఫ్రీ నెంబర్ తో అవినీతికి అడ్డుకట్ట

- ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
- అవినీతి నిరోధక వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్–09 అక్షరం న్యూస్

1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆవరణలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవం ను పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు , ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ దీక్షే తెలంగాణ సాధనకు దారి

- కాంగ్రెస్ ద్రోహం స్పష్టమని కొప్పుల ఈశ్వర్ విమర్శ
- తెలంగాణ రాష్ట్ర ప్రకటన కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలితమే
- అమరుల త్యాగాలపై కాంగ్రెస్ బాధ్యత తప్పించుకోలదు
- సోనియాను బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు దేవతగా ఎలా?



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 9 అక్షరం న్యూస్‌బీ

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేసీఆర్ 11 రోజుల దీక్ష, అమరుల మహాత్యాగాల ఫలితమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. విజయ్ దివస్ కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ నాయకులు “సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది” అని చెప్పడం రాజకీయ వంచన మాత్రమేనని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాలించిన కేంద్రంలోనే ఎందుకు రాష్ట్రం ఇవ్వలేదని ప్రశ్నించారు. ఉద్యమ కాలంలో కాంగ్రెస్ అనాలోచిత నిర?యాల వల్ల వందలాది మంది అమరులయ్యారని, ఆ మరణాలకు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ దీక్ష చేయకపోతే ఢిల్లీ తెలంగాణను ప్రకటించేదా? అని ప్రశ్నించిన ఈశ్వర్, “కెసిఆర్ దీక్షే కేంద్రాన్ని వణికించింది. చిదంబరం చేసిన ప్రకటన కూడా కేసీఆర్ పోరాటానికి ప్రతిఫలమే” అని అన్నారు.రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని ‘బలిదేవత’ అని, 500 మంది పిల్లల మరణాలకు ఆమెనె కారణమని విమర్శించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, “అప్పుడు బలిదేవత%ఔా% ఇప్పుడు దేవత ఎలా అయ్యింది?” అని ప్రశ్నించారు. “జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అన్న రేవంత్‌రెడ్డే తెలంగాణ ద్రోహి” అని తీవ్రమైన విమర్శలు చేశారు.అంబేద్కర్ సిద్ధాంతాలే తెలంగాణ పోరాటానికి ప్రేరణ అని పేర్కొంటూ, అమరుల త్యాగాలను స్మరించుకోవాలంటూ ఈశ్వర్ పిలుపునిచ్చారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

- ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మధు



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 09/అక్షరం న్యూస్: మండల పరిధిలోని గ్రామాల మహిళలు ప్రతి మంగళవారం ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మధు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా ప్రత్యేక శిబిరంలో డాక్టర్ మధు పాల్గొని మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వాతావరణం లో మార్పుల వల్ల చలి తీవ్రత పెరిగిపోయిందని మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు, శీతాకాలంలో కాచి వడపోసిన నీటిని తీసుకోవాలని, జలుబు జ్వరం వంటి లక్షణాలు కనబడితే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు.

## భారీ ర్యాలీతో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర అభ్యర్థి అబ్బాస్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 09: నిడిగొండ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి తన శక్తి వంచన లేకుండా పాటుపడ తానని ప్రజలు ఆదరించి తనను, వార్డు సభ్యులను గెలిపించాలని టిడిపి పార్టీ బలపరిచిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ అబ్బాస్ మియా ప్రజలను కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం చివరి రోజున మంగళవారం మండలంలోని నిడిగొండ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ అబ్బాస్ మియా,వార్డ్ సభ్యులు గ్రామస్తు లతో కలిసి భారీ ర్యాలీని నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ స్వతంత్ర అభ్యర్థిగా తనను ఆదరించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అయన ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పోటీలో ఉన్న వార్డు సభ్యులు మంగ చందు, చెబిలి వీరయ్య,తోడి యాదగిరి,బోల్లపల్లి ప్రవళిక, శ్రీనివాస్, కొంగరి నర్సింగరావు,మాల మల్లేశం, గ్రామ నాయకులు బుస్సాటి తానాజీ,మారపాక యాదగిరి,బిర్రు యాదగిరి,మహిళలు పాల్గొన్నారు

# నాకు ప్రశాంతత అంటే అది కాదు!

### స్మృతి మంధాన ఆసక్తికర పోస్టు

టీమ్ఇండియా క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి రద్దు చేసుకున్న మరుసటిరోజే ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్టుకు ఆసక్తికరమైన క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తోంది.పలాశ్ ముచ్చల్?తో వెడ్డింగ్ క్యాన్సిల్ చేసుకుంటున్నట్లు అదివారం ప్రకటన చేసిన మంధాన, మరుసటి రోజే సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసింది. అయితే ఈ పోస్ట్ ప్రమోషన్?కు సంబంధించింది. ఓ బ్రాండ్?ను ప్రమోట్ చేస్తున్న ఆమె ఎండార్స్?మెంట్?కు సంబంధించిన వీడియోను తన ఇన్?స్టాగ్రామ్? అకౌంట్?లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్?కు "నాకు ప్రశాంతత అంటే మౌనం కాదు, నియంత్రణ" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఈ





క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తుంది. ఆమె లైఫ్?లో ప్రస్తుత పరిస్థితిని ఉద్దేశించే ఇలా రాసిందంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అలాగే జరిగింది మర్చిపోయి, ముందుకు సాగుతూ కెరీర్?లో ఇంకెంతో సాధించాలంటూ కామెంట్ చేస్తున్నారు.అయితే మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్?తో తన వివాహం రద్దు చేసుకున్నట్లు రీసెంట్?గా మంధాన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం ముఖ్యమని భావిస్తున్నా. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని నేను. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని కోరుతున్నా. భారత్ తరపున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలిచేలా కృషి చేస్తా. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు. ముందుకు సాగవలసిన సమయం ఇది" అని మంధాన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్?లో రాసుకొచ్చింది. "నేను జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకున్నాను. ఆధారాల్లేని వదంతులను ఈజీగా నమ్మకూడదని కోరుతున్నా. ఇది నా జీవితంలో అత్యంత కష్టసమయం. ఆధారాల్లేని ఈ వదంతులు వ్యాప్తి చేసేముందు ముందు ఒక్కసారి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో మన మాటలు అవతలి వ్యక్తిని బాధిస్తాయనే విషయాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. నా ప్రతిష్ఠకు భంగం కలిగించే, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై మా లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్ట సమయంలో నాకు అండగా నిలిచినవారికి ధన్యవాదాలు" అని పలాశ్ మచ్చల్ తన ఇన్?స్టా స్టోరీలో రాసుకొచ్చారు. కాగా, ఈ ఇద్దరి పెళ్లి గతనెల 23న జరగాల్సింది. కానీ, ఆ రోజు మంధాన తండ్రి శ్రీనివాస్ ఆనారోగ్యానికి గురవ్వడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చనువుగా చాటింగ్ చేశాడని ఆరోపిస్తూ కొన్ని స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. దీనిపై ఇరు కుటుంబాలు స్పందించలేదు. అనంతరం తమ పెళ్లి రద్దు చేసుకున్నట్లు మంధాన- పలాశ్ వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు.

## పాండ్యా స్థానాన్ని ఎవరూ రీప్లేస్ చేయలేరు

### టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్



దక్షిణాఫ్రికాతో జరగబోయే ముఖ్యమైన టీ20 అంతర్జాతీయ సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పై భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హార్దిక్ జట్టులో 'ఇర్రిప్లేసబుల్' అంటే, ఎవరూ భర్తీ చేయలేని ఆటగాడు అని బంగర్ అభివర్ణించారు. వికెట్ల మధ్యలో వేగంగా పరుగులు చేయగల సామర్థ్యం, అలాగే నలుగురు ప్రధాన పేసర్లలో ఒకరిగా తన కోటా అయిన నాలుగు ఓవర్లను పూర్తి చేయగల సత్తా హార్దిక్‌కు ఉంది. ఈ ప్రత్యేకమైన సమతుల్యత కారణంగా భారత జట్టులో అతని స్థానం అత్యంత ముఖ్యమైనదని బంగర్ స్పష్టం చేశారు. సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. "హార్దిక్ పాండ్యా బౌలింగ్, బ్యాటింగ్‌లలో జట్టుకు అందించే సమతుల్యత చాలా అద్భుతమైనది. అతను లోయర్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగలడు, అదే సమయంలో నలుగురు పేసర్లలో ఒకరిగా నాలుగు ఓవర్లు వేయగలడు. ఈ కారణంగానే టీమిండియాలో అతని స్థానం అసాధారణమైనది, దానిని ఎవరూ భర్తీ చేయలేరు" అని తెలిపాడు. టీమిండియా రాబోయే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 కోసం సన్నాహాలు చేస్తున్న తరుణంలో, హార్దిక్ పాండ్యా పాత్ర మరింత కీలకంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అతను పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండి, బ్యాట్, బాల్‌తో రాణిస్తే, భారత్ జట్టుకు అది గొప్ప బలాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు. దక్షిణాఫ్రికాతో జరిగే ఈ టీ20 సిరీస్.. హార్దిక్ పాండ్యా తన ఫామ్, ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి, జట్టులో తన 'ఇర్రిప్లేసబుల్' హోదాను మరోసారి నిలబెట్టుకోవడానికి ఒక మంచి వేదిక కానుంది.

## మీడియాపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా..!



హార్దిక్ పాండ్యా గర్ల్‌ఫ్రెండ్ అయిన మహికా శర్మ.. ముంబై లోని భద్ర నుంచి..మెట్లు దిగుతూ బయటకు వస్తుండగా అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్లు.. అసౌకర్యంగా వీడియోలు తీశారు. ఆ వీడియోలు చూసిన.. హార్దిక్ చాలా బాధపడ్డారు. తాను కెమెరాలకు అలవాటు పడిపోయానని..కానీ ఓ మహిళను అలా అసభ్యంగా చిత్రీకరించడం సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హార్దిక్ తన అభిప్రాయాన్ని ఇంస్టాగ్రామ్.. ద్వారా పంచుకున్నారు. ప్రజల్లో ఉన్నవారిని మీడియా ప్రశ్నించడం. .ఫోటోలు తీయడం సహజమే అని చెప్పారు. కానీ లైమ్‌లైట్ కోసం ఒక మహిళ గౌరవాన్ని దెబ్బతీయడం.. తాను అస్సలు ఒప్పుకోనని అన్నారు. ప్రతి మహిళకు గౌరవం.. వ్యక్తిగత స్పేస్.. ఉండాల్సిందేనని ఆయన గట్టిగా చెప్పారు. హార్దిక్..మహీకా ప్రేమను 2025 అక్టోబర్‌లో అధికారికంగా ప్రకటించారు. అంతకుముందే సోషల్ మీడియాలో వాళ్ల ట్రావెల్ ఫోటోలు, కామెంట్లు చూసి అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు. తర్వాత హార్దిక్ తన పుట్టినరోజు ముందు బీచ్ ట్రిప్..పూజ ఫోటోలతో సంబంధాన్ని ఖరారు చేశారు. మహీకా శర్మ 24 ఏళ్ల.. యువ మోడల్. ఆమె యోగా ట్రైనర్‌గా కూడా పనిచేస్తోంది. ఫ్యాషన్ డిజైనర్లతో పని చేసింది. ఎకనామిక్స్, ఫైనాన్స్‌లో చదువుకుని డిగ్రీ కూడా పొందింది. వీరిద్దరి ప్రేమకు అభిమానులు సోషల్ మీడియాలో మంచి మద్దతు ఇస్తున్నారు. ఇటీవల మహీకా చేతికి పెద్ద ఉంగరం కనిపించడంతో నిశ్చితార్థం వార్తలు కూడా వినిపించాయి. అయితే తాను కేవలం ఆభరణాలు ఇష్టపడతానని ఆమె నవ్వుతూ ఆ వార్తలకు చెక్ పెట్టింది.

# శ్రీలంకతో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్

**భారత మహిళల జట్టును ప్రకటించిన బీసీసీఐ**

**కెప్టెన్‌గా వ్యవహరించనున్న హర్మన్‌ప్రీత్ కౌర్**

**స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు**



శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) ప్రకటించింది. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. నవంబర్ 2న జరిగిన ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది ఆటగాళ్ళు దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, తమను తాము రిఫ్రెష్



చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు, శ్రీలంక జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్నందున జట్టు విరామం త్వరలో ముగుస్తుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన చాలా మంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. అయితే, అత్యంత ప్రముఖమైన పేరు స్మృతి మంధాన. మంధాన ఇటీవల తన వివాహాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది. నవంబర్ 23న పలాష్ ముచ్చల్‌ను వివాహం చేసుకోవాల్సి ఉంది. కానీ ఆ రోజు అది వాయిదా పడింది. ఆపై రెండు వారాల తర్వాత, మంధాన తన వివాహాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఫలితంగా, ఈ పెద్ద వ్యక్తిగత ఎదురుదెబ్బ తర్వాత మంధాన వెంటనే మైదానంలోకి తిరిగి వస్తుందా లేదా విరామం తీసుకుంటుందా అనే దానిపై దృష్టి కేంద్రీకరించబడింది. అయితే, టీం ఇండియా వైస్-కెప్టెన్ తాను తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసింది.

సిరీస్ వివరాలు: భారత్, శ్రీలంక మహిళల జట్ల మధ్య మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ డిసెంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 30న ముగుస్తుంది. వేదికలు: విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. జట్టు ఎంపిక: ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు. కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ జట్టులో చోటు దక్కించుకున్నారు.

భారత మహిళల టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

# తొలి టీ20లో భారత్ రికార్డు విజయం

### హార్దిక్ ఆల్‌రౌండ్ షో.. బౌలర్ల సమష్టి ప్రదర్శనతో సఫారీలు కుదేలు

కటక్ : సొంతగడ్డపై వచ్చే ఏడాది జరుగబోయే టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో ఉన్న భారత జట్టు.. మెగా టోర్నీ ప్రయాణాన్ని ఘనవిజయంతో ఆరంభించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా మంగళవారం కటక్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్ఇండియా.. 101 పరుగుల భారీ తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేసి సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. బ్యాట్‌తో టాపార్డర్ నిరాశపరిచినా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' హార్దిక్





పాండ్యా (28 బంతుల్లో 59 నాటౌట్, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. అతడి మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత ఓవర్లలో 175/6 స్కోరు చేసింది. ఛేదనలో దక్షిణాఫ్రికా.. భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో 12.3 ఓవర్లలో 74 రన్స్‌కే తోకముడిచింది. అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్, అక్షర్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇరుజట్ల మధ్య రెండో టీ20 ఈనెల 11న ముల్లాన్‌పూర్‌లో జరుగుతుంది.

### హార్దిక్ ధనాధన్

48/3. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ పవర్ ప్లేలో చేసిన స్కోరిది. టెస్టు, వన్డే సారథి శుభ్‌మన్ గిల్ (4), టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12)తో పాటు స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ (17) తీవ్రంగా నిరాశపరిచారు. ఎంగిడి వరుస ఓవర్లలో షాకులివ్వడంతో టీమ్ఇండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఈ దశలో హైదరాబాదీ బ్యాటర్ తిలక్ వర్మ (26), అక్షర్ (23) కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 30 రన్స్ జోడించినా వేగంగా ఆడలేకపోయారు. అయితే 12వ ఓవర్లో తిలక్ ఔట్ అవడంతో క్రీజులోకి వచ్చిన హార్దిక్.. ఆరంభం నుంచే సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మహారాజ్ బౌలింగ్‌లో రెండు భారీ సిక్సర్లు బాదిన అతడు.. నోకియా బౌలింగ్‌లో రెండు బౌండరీలు కొట్టాడు. అక్షర్ నిష్క్రమించినా ఆఖర్లో దూబె (11), జితేశ్ శర్మ (10లి)తో కలిసి భారత్‌కు భారీ స్కోరునందించాడు. సిపమ్ల ఓవర్లో అతడు 18 పరుగులు రాబట్టగా నోకియా ఆఖరి ఓవర్లోనూ 12 రన్స్ వచ్చాయి.

### పెవిలియన్‌కు సఫారీల క్యూ

ఛేదనలో తొలి ఓవర్లోనే డికాక్ వికెట్ కోల్పోయిన సఫారీలు.. ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో డికాక్, స్టబ్స్‌ను ఔట్ చేసి సౌతాఫ్రికా వికెట్ల పతనాన్ని మొదలెట్టగా స్పిన్నర్లు అక్షర్ (2/7), వరుణ్ (2/19) రాకతో సఫారీ బ్యాటర్ల పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఆరో ఓవర్లో బంతినందుకున్న అక్షర్.. తొలి బంతికే సఫారీ సారథి మార్క్మ్ (14)ను బౌల్డ్ చేశాడు. మరుసటి ఓవర్లో మిల్లర్ (1)ను హార్దిక్ బోల్తా కొట్టించగా వరుణ్.. ఫెరీరా (5)ను పెవిలియన్‌కు పంపాడు. యాన్సెన్ (12)ను వరుణ్ పదో ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయగా బుమ్రా ఒకే ఓవర్లో బ్రెవిస్ (22), మహారాజ్‌ను ఔట్ చేసి సఫారీల ఓటమిని ఖరారుచేశాడు. దూబే 13వ ఓవర్లో సిపమ్ల (2)ను ఔట్ చేసి లాంఛనాన్ని పూర్తిచేశాడు.

ఈ మ్యాచ్‌లో బ్రెవిస్ వికెట్ తీయడం ద్వారా టీ20ల్లో వంద వికెట్ల ఘనతను పూర్తిచేసిన బుమ్రా.. భారత్ తరపున మూడు ఫార్మాట్ల లోనూ 100 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు.

# మార్చిలో సినిమా పండగే..

2025 క్లైమాక్స్‌లో ఉన్నాం. ఈ యేడాది జయాపజయాల జాబితా సిద్ధం అవుతోంది. ఈలోగా 2026 ప్రణాళికలు కూడా పటిష్టంగా తయారవుతున్నాయి. 2026 సంక్రాంతికి ఎలాంటి సినిమాలు వస్తున్నాయి అనేదానిపై ఓ స్పష్టత వచ్చేసింది. సంక్రాంతి తరవాత వేసవి సీజన్ చాలా కీలకం. ముఖ్యంగా మార్చి నుంచే హవా మొదలైపోతుంది. ఐపీఎల్ సీజన్ రసవత్తరంగా మారకముందే సినిమాల్ని విడుదల చేయడం మంచిదన్నది నిర్మాతల ఉద్దేశ్యం. అందుకే మార్చిపై గట్టిగా గురి పెడుతున్నారు. 2026 మార్చిలో భారీ సినిమాలు రాబోతున్నాయి. ఈనెలని టార్గెట్ చేస్తూ టాలీవుడ్ లో చాలా సినిమాలు రెడీ అవుతున్నాయి. రామ్ చరణ్ 'పెద్ది' మార్చి ఆఖరి వారంలో తీసుకొద్దామనుకొంటున్నారు. మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలన్నది ప్లాన్. సరిగ్గా అదే సమయానికి నాని 'పారడైజ్'ని తీసుకొద్దానుకొంటున్నాడు. ఈ రెండు సినిమాలూ ఒక రోజు వ్యవధిలో రావాల్సివుంది. అయితే.. 'పెద్ది' రిలీజ్ ఖాయమైపోతే.. పారడైజ్ ఓ వారం వెనక్కి లేదా ముందుకు వెళ్లే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ %-%ఉస్తాద్ భగత్ సింగ్%-% చిత్రాన్నీ మార్చిలోనే విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. చిత్రీకరణ కూడా దాదాపుగా





పూర్తయ్యింది. కాబట్టి.. విడుదలకు ఎలాంటి ఢోకా లేనట్టే. ఈరోజు నుంచే ప్రమోషన్స్ కూడా మెల్లగా మొదలెడతారు. ఫస్ట్ సింగిల్ పలకరించడానికి సిద్ధంగానే వుంది. మరోవైపు కన్నడ నుంచి 'టాక్సిక్' కూడా మార్చిలోనే విడుదల చేయాలని ఫిక్సయ్యారు. యష్ నటించిన సినిమా ఇది. తన నుంచి వచ్చిన 'కేజీఎఫ్', 'కేజీఎఫ్ 2' తెలుగులో ఎంతటి ప్రభావాన్ని చూపించాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మార్చి 19న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాతలు తాజాగా ప్రకటించారు. మొత్తానికి మార్చిలో ప్రతీ వారం ఓ భారీ సినిమా పలకరించడం ఖాయం. ఏప్రిల్, మేలలో కూడా ఇదే జోరు కొనసాగించే అవకాశం ఉంది. రెండు మూడేళ్లుగా సమ్మర్ సీజన్‌ని టాలీవుడ్ సరిగా వాడుకోలేదు. ఈసారి మాత్రం ఆ తప్పు చేయకపోవొచ్చు.

## నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ




శర్వానంద్ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి రిలీజ్ కి రెడీ అయ్యింది. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాని అనిల్ సుంకర నిర్మించారు. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు. ఈ సినిమా రిలీజ్ టైం లాక్ చేశారు. ఈ సంక్రాంతికి జనవరి 14న సినిమా విడుదల కానుంది. ప్రీమియర్ షో సమయం %-% సాయంత్రం 5:49. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. ఈ సినిమా సాయంత్రం రిలీజ్ ని ఎంచుకుంది శర్వానంద్ నటించిన శతమానం భవతి, ఎక్స్‌ప్రెస్ రాజా చిత్రాలు జనవరి 14న విడుదలయ్యాయి. ఆరకంగా ఈ సినిమాకి పాజిటివ్ సెంటిమెంట్ వుంది. ఈ పండుగకి చాలా పోటీ వుంది. పండగ చివర్లో సినిమాకు కాస్త పోటీ తగ్గుతుంది, సెలవలు కూడా మిగిలే ఉంటాయనే ఆలోచనలో వుంది టీమ్. అందుకే సాయంత్రం ఆటలతో సినిమా మొదలుపెడుతున్నారు. రామ్ అబ్బరాజు మంచి ఫ్యామిలీ టచ్ వున్న సినిమాలు తీసే దర్శకుడు. సామజవరగమన చిత్రానికి పని చేసిన నందు భాను ఈ టీమ్ లోనూ ఉన్నారు. ఇది పక్కగా పండగకి రావాల్సిన సినిమా అని దర్శక నిర్మాతల నమ్మకం. అందుకే ఇంతపోటీలోనూ కూడా వదులుతున్నారు.

## 'మోగ్లీ' సినిమా దర్శకుడికి అండగా సాయి ధరం తేజ్

బాలకృష్ణ 'అఖండ 2' అనుకున్న టైమ్ రిలీజ్ అయి ఉంటే ఈ వారం దాదాపు 15 కొత్త సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యేవి. అయితే అఖండ 2 మూవీ అనూహ్యంగా వాయిదా పడడం, రిలీజ్ డేట్ పై ఇంకా క్లారిటీ రాకపోవడంతో ఈ వారం సినిమాల రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ 'అఖండ 2' డిసెంబరు 12న బాక్సాఫీసు ముందుకు వస్తే.. ఆ రోజు విడుదలయ్యేందుకు సిద్ధమైన పలు సినిమాలు వాయిదా పడే అవకాశాలున్నాయి. అందులో సుమ కుమారుడు రోషన్ హీరోగా నటించిన మోగ్లీ కూడా ఉంది. కలర్ ఫొటోతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. చాలా రోజులుగా కష్టపడి తెరకెక్కించిన మోగ్లీ సినిమా వాయిదా పడే అవకాశాలుండడంతో ఈ ట్యాలెంటెడ్ డైరెక్టర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. 'సినిమాపై ఎంతో ప్యాషన్ ఉన్న వ్యక్తులు ఈ ప్రాజెక్టులో భాగమయ్యారు.

## పవన్ కల్యాణ్ ఎవరికి తలవంచడు..

**సహజ నటి జయసుధ**

మెగా ఫ్యామిలీతో సహజ నటి జయసుధకు బలమైన అనుబంధం ఉంది. మెగాస్టార్ చిరంజీవి, నాగబాబుతోనే కాకుండా పవన్ కల్యాణ్‌తో కలిసి ఆమె పలు చిత్రాల్లో నటించారు. వారి మాదిరిగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో కొనసాగి రాజకీయ జీవితాన్ని ముందుకు కొనసాగించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా సేవలు అందించారు. తాజాగా ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.సినిమా పరిశ్రమలో బలమైన పాత్రలు వేస్తూ నటిగా కొనసాగుతున్నారు. వివాదాలకు పూర్తిగా దూరంగా ఉండే ఆమె..తాజాగా ఏపీలో ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె పవన్ కల్యాణ్ వ్యక్తిత్వం గురించి, ఆయన ప్రొఫెషనల్ విజన్ గురించి మంచి మాటలు చెప్పారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది. జయసుధ చెప్పిన మాటల విషయానికి వస్తే..పవన్ కల్యాణ్ వండర్‌ఫుల్ మ్యాన్. ఆయన యాటిట్యూడ్ విషయంలో యాక్టింగ్ ఉండదు. ఇప్పుడు డిప్యూటీ సీఎం అయినా.. అప్పుడు ఎలా ఉన్నాడో ఇప్పుడు అలానే ఉన్నాడు. ఆయనలో ఎలాంటి మార్పు లేదు. సినిమా రంగంలో ఎవరికీ తలవంచలేదు. రాజకీయ రంగంలో కూడా ఎవరికి తలవంచడం లేదు. తనకు ఓ స్టయిల్ ఉంది. తనకు కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. తనకు పట్టుదల ఉంది కాబట్టే రాజకీయాల్లో అందర్నీ ఎదురించి నిలబడగలిగాడు. పవన్ కల్యాణ్ కాకుండా వేరే వాళ్లు ఉంటే.. ఇప్పటికే వెళ్లిపోయి ఉండే వారు అని సహజ నటి జయసుధ అన్నారు. పవన్ కల్యాణ్ గురించి నాకు బాగా తెలుసు. ఆయన ఏదైనా అనుకొంటే మధ్యలో వదిలేసే రకం కాదు. ఆయన పడిన కష్టం. ప్రజా జీవితం పట్ల ఆయనకు ఉండే సిన్సియారిటీనే ఆయనను ఇంతవరకు తీసుకొచ్చాయి. ఆయన కమిట్‌మెంట్ చూసి ఆయనను అప్రిషియేట్ చేయాలి. ఎందుకంటే.. రాజకీయ రంగంలో కుళ్లును చూసి మనకెందుకులే అని వెళ్లిపోయి ఉండవచ్చు. కానీ అలా చేయలేదు అని జయసుధ అన్నారు. సినిమా రంగంలో ఆయన నటిస్తానని అంటే.. ఎంతైనా, ఏదైనా ఇవ్వడానికి నిర్మాతలు, దర్శకులు రెడీగా ఉన్నారు. కానీ వాటన్నింటిని వదులుకొని ప్రజా జీవితానికే మొగ్గు చూపారు. అందుకు ఆయనను అభినందించాలి. ఇవన్నీ నా వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే అని జయసుధ అన్నారు. పవన్ కల్యాణ్ మంచితనాన్ని జయసుధ ఆకాశానికి ఎత్తేసిన వీడియోను అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేసి ట్రెండ్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ విషయానికి వస్తే.. అటు రాజకీయ రంగంలోను, సినిమా రంగంలోను తనదైన ప్రభావాన్ని చూపుతున్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడమే కాకుండా గతంలో తాను అంగీకరించిన సినిమాలను పూర్తి చేస్తున్నారు. ఇటీవల ఆయన నటించిన హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాలు అభిమానులకు మంచి కిక్ ఇచ్చాయి. ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్ అనే చిత్రంలో నటించారు. త్వరలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నది.

## అఖండ 2 విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది.14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ.28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది . ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. తమన్ సంగీతం అందిస్తున్నారు.

## చిరంజీవి శత్రువునైనా క్షమిస్తారు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు. భోళా శంకర్ తర్వాత కొంత విరామం తీసుకున్న ఆయన, ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. అందులో భాగంగా దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మనశంకర వరప్రసాద్ గారు' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అవ్వనున్నట్టు సమాచారం.చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబో మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్ లో నటించబోతున్నారట. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్లా' పాటకు అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమా వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. గతంలో చిరంజీవితో మరో సినిమా చేయాల్సి ఉందని, అయితే డేట్స్ సమస్యల వల్ల ఆ సినిమా జరగలేదని చెప్పారు.అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. 'అనవసరంగా డిలే అవుతుండడంతో, చిరంజీవి గారికి చెప్పకుండా నేనే వెళ్లిపోయా. సడన్‌గా ప్రాజెక్ట్ నుండి జంప్ అయ్యాను'అని అనిల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

## ఉస్తాద్' పాటలపై ఫ్యాన్స్ ఆసక్తి




పవన్ కల్యాణ్ తో దేవిశ్రీ ప్రసాద్ కాంబో ఎప్పుడూ మిస్‌ఫైర్ కాలేదు. 'జల్సా' పాటలన్నీ సూపర్ హిట్టే. 'గబ్బర్ సింగ్' అయితే.. ఇక చెప్పాల్సిన పనిలేదు. 'సర్దార్ గబ్బర్ సింగ్' సినిమా ఫ్లాప్ అయినా, ఆల్బమ్ మాత్రం నిరుత్సాహ పరచలేదు. ఇప్పుడు మరోసారి వీరి కాంబోని చూసే ఛాన్స్ దక్కింది. 'ఉస్తాద్ భగత్‌సింగ్' తో. హరిష్ శంకర్‌కు మ్యూజిక్ విషయంలో మంచి టేస్ట్ వుంది. తన సినిమాల్లో పాటలన్నీ బాగుంటాయి. పైగా డీఎస్పీతో మంచి రాపో ఉంది. అందుకే 'ఉస్తాద్' లో పాటలెలా ఉంటాయో అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఉస్తాద్ నుంచి ఫస్ట్ సింగిల్ గా 'దేఖ్‌లేంగే' రాబోతోంది. ఈరోజు ప్రోమో వదిలారు. 'స్టెప్పేస్తే భూకంపం' అనే హుక్ లైన్ తో ప్రోమో వదిలారు. ఆ కాసేపటి ప్రోమోకే పవన్ ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. పవన్ లుక్, గ్రేస్, డ్రస్సింగ్%ా% ఇవన్నీ ఫ్యాన్స్‌కి బాగా నచ్చేశాయి. పవన్ పై తన అభిమానాన్ని దేవిశ్రీ మరోసారి ఈ సినిమాతో చాటుకోబోతున్నాడని అనిపిస్తోంది. ఈమధ్య ఓ ఇంటర్వ్యూలో కూడా %-%ఉస్తాద్%-% ఆల్బమ్ గురించి ప్రస్తావించాడు దేవిశ్రీ.

ఈ సినిమాలో పాటలు అదిరిపోయాయని, తాను ఓ పాట చూశానని, వన్స్ మోర్ అనాలనిపించేలా ఈ పాటన్ని డిజైన్ చేశారని, పవన్ కూడా చాలా కాలం తరవాత స్టెప్పులేయాలన్న ఉత్సాహం చూపించారని చెప్పుకొచ్చాడు దేవి. బహుశా.. ఈ పాటలోనే పవన్ శ్రద్ధగా స్టెప్పులేశారేమో అనిపిస్తోంది. సాధారణంగా ఆల్బమ్ లోని ది బెస్ట్ సాంగ్ నే ఫస్ట్ సింగిల్ గా వదులుతుంటారు. ఈ ఆల్బమ్ లోని బెస్ట్ సాంగ్ కూడా ఇదే అనిపిస్తోంది. ఈనెల 13న పూర్తి పాట బయటకు రాబోతోంది. ఆ రోజు హైదరాబాద్ లో ఓ ఈవెంట్ నిర్వహించే ఛాన్స్ వుంది. మార్చిలో %-%ఉస్తాద్%-%ని రిలీజ్ చేసే ప్లానింగ్ లో ఉన్నారు నిర్మాతలు.

## గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇయ్యండి.....

- అభివృద్ధి చేసి చూపిస్తా..
- సర్పంచ్ అభ్యర్థి కోడూరు ఉమాదేవి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్)

గొల్లగూడెం ఇండిపెండెంట్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేయుచున్న ఉమాదేవి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా అభ్యర్థి ఉమాదేవి మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి నా లక్ష్యమని, మీరు వేసే ప్రతి ఓటు నాకు చాలా అమూల్యమైనదిగా భావిస్తానని నా మీద మీరు పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కచ్చితంగా నెరవేరుస్తానని, అన్నివేళలా గ్రామ అభివ ృద్ధికై పాటుపడతానని మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఓటర్లను అభ్యర్థించడం జరిగినది. ఈ ప్రచార కార్యక్రమంలో బీసీ నాయకులు కోడూరు వీర క ృష?, ఇసనపెల్లి వీరయ్య, ఇస్నెపల్లి శ్రీనివాసరావు,ఎలా సాగరం శ్రీను, ఇలా సాగరం వెంకటరావు, బొగ్గుల పుల్లారెడ్డి, కోడూరు సత్యనారాయణ, బొడ్డు క ృష?, బొడ్డు శీను,ఇసనేపల్లి అశోక్, లక్ష్మణ్, నరసింహారావు, దేవదానం, తోటపల్లి క ృష , తదితరులు పాల్గొన్నారు

## రెచ్చగొట్టే పోస్టు పెడితే కఠిన చర్యలు
## ఎస్సై దీకొండ రమేష్



ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 09

(అక్షరం న్యూస్ ) స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకో పడతాయని ఎస్ఐ దీకొండ రమేష్ హెచ్చరించారు ఈ సందర్భంగా అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నేపథ్యంలో.... రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీలు, ఆరు ఆమ్లెట్ విలేజ్ పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు .పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో. అన్ని గ్రామాల వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు. రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసిన కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసు ల కి సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్సై దీకొండ రమేష్ ప్రజలను కోరారు

## రంగంబంజర
## గ్రామపంచాయతీ ఏకగ్రీవం..

- కాంగ్రెస్‌కు సర్పంచి, బీఆర్ఎస్ కు ఉపసర్పంచ్..
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల సమన్వయంతో పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని రంగం బంజర గ్రామపంచాయతీ సర్పంచ్ ఏకగ్రీవమైంది. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో మాట్లాడుకొని ఓ నిర?యానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. కాంగ్రెస్ సర్పంచిగా దేవరం ఎల్లి శ్రీనివాసరావుకు, బీఆర్ఎస్ పార్టీకి ఉపసర్పంచ్ గా బొల్లిగర్ల క ృష? పదవిని ఏకగ్రీవం చేసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో ఎనిమిది వార్డులు ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి నాలుగు, బిఆర్ఎస్ పార్టీకి నాలుగు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సమన్వయంతో వ్యవహరించి ఈ నిర?యాన్ని తీసుకున్నారు. ఏకగ్రీవం అయితే గ్రామాభివ ృద్ధికి ప్రభుత్వం నుండి నిధులు వచ్చే అవకాశం ఉండటంతో వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఇరు పార్టీల నాయకులు మాట్లాడుకుని ఒప్పందానికి వచ్చి ఏకగ్రీవం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సోనియమ్మ త్యాగం తెలంగాణ ప్రజానీకం మరువదు

- ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేసిన వీర వనిత సోనియా గాంధీ ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి
- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/చుంచుపల్లి/ డిసెంబర్ 09/ అక్షరం న్యూస్: 4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ అప్పటి ప్రభుత్వం సాహసోపేత నిర?యంను తీసుకుని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియా గాంధీ నిర?యాన్ని తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ లోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఆర్ఆర్ఆర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై డిసెంబర్ 9న సోనియాగాంధీ నాయకత్వంలోని నాటి యూపీఏ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసిన రోజునీ గుర్తు చేసారు. 4 కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవిస్తు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర?యం తీసుకుంధని ,ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను సాకారం చేశారని అన్నారు. అందుకే ఇవాళ తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర?యించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నామని, తెలంగాణ అభివ ృద్ధి వైపు పురోగమిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, పెనగడప నాగరాజు, కల్లూరి సంపత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రేస్ లో కాంగ్రెస్ దే విజయం కావాలి..


- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
- చుంచుపల్లి, నందా తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం..
- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి..
- భారీ ఎత్తున తరలివచ్చిన జనం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించి రేసులో కాంగ్రెస్ ను ముందు ఉంచాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కోరారు. చుంచుపల్లి మండలం చుంచుపల్లి గ్రామంలో బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ మద్దతు దారు వీరన్న, నందాతండా గ్రామంలో ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న మంగీలాల్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అధికార పార్టీ మద్దతుదారులు గెలిస్తే అభివ ృద్ధి పరంగా గ్రామాలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. వీరన్న, మంగీలాల్ విజయం గ్రామాల్లోని కొత్త మార్పులకు నాంది అవుతుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో గతంలో ఎన్నడూ లేదంటగా పల్లె సీమలు ప్రగతి వైపు దూసుకుపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు ప్రచార కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.





# ఎన్నికల్లో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్
- హుజురాబాద్ ఏసిపి ఎం మాధవి.



కరీంనగర్/జమ్మికుంట/ఇల్లందకుంట/అక్షరం న్యూస్: గ్రామాలలో జరగబోయే సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి, ఏం మాధవి అన్నారు. ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల పరిధిలోని కోరపెల్లి, మడిపల్లి , ఇల్లందకుంట మండల పరిధిలోని గ్రామాల్లో, పురవీధులు, ప్రధాన రహదారుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంపీసీసి) అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు శాంతిభద్రతలకు విగాథం కలిగించకుండా శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రజల భద్రత, ఎన్నికల శాంతిభద్రతల కోసం పోలీసులు నిరంతరం గ్రామాల్లో పర్యవేక్షణ చేస్తున్నట్లు ఏ సి పి తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ రామక ృష? గౌడ్, లక్ష్మీనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ లు సతీష్, నాగరాజు, ఎం క్రాంతి కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఒక్క ఛాన్స్ ఇవ్వండి...

- **రాజకీయ గురువుల ఆశీస్సులతోనే పోటీ...**
- **గెలిపిస్తే రుణం తీర్చుకుంటా...**
- **బిఆర్ఎస్ బలపరిచిన**
- **కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తాళ్ల సుధారాణి...**



ఖమ్మం / స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

తల్లాధ మండల పరిధిలోని గోపాల పేట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయతోనే రాజకీయంగా అడుగులు వేశానని. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి. తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్, ఆశీస్సులతోనే . గోపాల్ పేట కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ అభ్యర్థి తాళ్ల సుధారాణి అన్నారు.ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో సుమారు పది లక్షల గ్రాంటును తీసుకువచ్చి గ్రామ అభివ ృద్ధికి క ృషి చేశామని . 70 లక్షల గ్రాంటు తీసుకొచ్చి సుమారు గ్రామంలో అన్ని సిసి రోడ్డులుగా మార్చాము గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు పది తీసుకొచ్చాము ఇలా ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గ ృహజ్యోతి, మహాలక్ష్మి , ఇందిరమ్మ చీర ల పంపిణీ లబ్ధిదారులకు అందాయని తెలియపరిచారు. అలాగే గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో స్మశాన వాటికలకు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోనే గోపాలపేట గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివ ృద్ధి పనులు పూర్తి చేసి క ృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో పోటీకి దిగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ దయ ఉన్నంతవరకు స్థానిక ప్రజలు చేయూతనిస్తారని. ఆదరించి గ్రామ సర్పంచిగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు , తదితరులు హాజరయ్యారు.


## ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

- **కిష్టంపేట సర్పంచ్ అభ్యర్థి మ్యాదరి ప్రణీత స ృజన్**



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 9 /అక్షరం న్యూస్:ప్రజలు ఆదరించి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి చూపిస్తానని కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి మ్యాదరి ప్రణీత స ృజన్ అన్నారు మంగళవారం గ్రామంలో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి చూపిస్తామని అన్నారు గ్రామంలో మురికి కాలువల సమస్యలు లేకుండా అండర్ డ్రైనేజీ నిర్మిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటామని అన్నారు ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచామని అన్ని వర్గాల ప్రజలు ఆదరించి ఆశీర్వదించి కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

## ఫోన్ పే కొట్టు.. ఓటు పట్టు!




జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 09:

రాష్ట్రంలో తొలి విడత ఎన్నికలకు ప్రచారం ముగియడంతో అభ్యర్థులు, వారి మద్దతుదారులు ప్రలోభాలకు తెరలేపారు. గ్రామంలో ఉన్న ఓటర్లకు నేరుగా డబ్బులు పంచుతుండగా వలస ఓట్లపైనా ద ృష్టి పెట్టారు. వారికి ఫోన్లు చేసి మాట్లాడుతున్నారు. తప్పకుండా తమకే ఓటు వేయాలని కోరుతున్నారు. ఫోన్ పే గూగుల్ పే వంటి యూపీ ఐ పేమెంట్స్ ద్వారా డబ్బులు పంపుతున్నారు. ఓటుకు రేట్ కట్టడంతో పాటు రానుపోను దారి ఖర్చులకు" పే" చేస్తున్నారు, వేరు,వేరు ప్రాంతాల్లో ఉన్న వారిని కొందరు నేరుగా వెళ్లి ఓటు వేయాలని వేయాలని అభ్యర్థిస్తున్నాను

# అభివృద్ధిపై నమ్మకం ఉంచి..

# వ్యక్తిత్వాన్ని గమనించి గెలిపించండి...





- **తల్లాడ మేజర్ పంచాయతీ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి)..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ /9 (అక్షరంన్యూస్)

తల్లాడ: ఒక్కసారి అవకాశం ఇచ్చి సర్పంచ్ గా గెలిపిస్తే తల్లాడ మేజర్ పంచాయతీని అన్ని విధాల అభివ ృద్ధి చేసి చూపిస్తానని టీడీపి, మద్దతు తెలిపిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) అంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం తల్లాడ,

ఎన్టీఆర్ కాలనీలో దాదాపు 150 మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. తల్లాడ లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, కోతులు, కుక్కలు బెడద వంటి సమస్యలు పరిష్కరించి తల్లాడ మేజర్ పంచాయతీకి గుర్తింపు తెచ్చే విధంగా క ృషి చేస్తానని హామీ ఇస్తూ తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. తల్లాడ మేజర్ పంచాయతీ రిజర్వేషన్ జనరల్ అయినా బీసీ వర్గానికి చెందిన తనకి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నిర?యించిందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారం, టీడీపీ, బలపరిచిన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని అభివ ృద్ధి పై నమ్మకం ఉంచి, వ్యక్తిత్వాన్ని గమనించి తనని సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరాజు, బీఆర్ఎస్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, జి.వి.ఆర్, గుంటుపల్లి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటి కస్తూరి రాజు టిడిపి, బీఆర్ఎస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో విద్యార్థినికి సైకిల్ వితరణ..






- **జాలా లయన్ పుల్లారావు**
- **మహాలక్ష్మి దంపతుల పెళ్లిరోజున...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ వైరా డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాలా లయన్ పుల్లారావు లయన్ శ్రీమతి మహాలక్ష్మి దంపతుల పెళ్ళి రోజు సందఠరేగా వైరా కి చెందిన ఎం. హేమశ్రీ కు సైకిల్ ను అందించారు. అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమము లో లయన్ లగడపాటి ప్రభాకరరావు జిల్లా మార్కెటింగ్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆదుకోవటం గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ విజన్ కో ఆర్డినేటర్ లయన్ శ్యాం బాబు ఉండ్రు, డిసి లయన్ శ్రీమతి ఉండ్రు వరలక్ష్మి, మరియు ట్రెజరర్ గంగవరపు కిషన్ రాయ్, సెక్రటరీ వుయ్యూరు రామక ృష? కె గోపి,లయన్స్ ఐ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శాంతియుత ఎన్నికల ప్రక్రియ కోసం రామగుండం పోలీస్ కమీషనరేట్ లో సెక్షన్163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికలు డిసెంబర్ 11న జరగనున్న నేపథ్యంలోపైన తెలిపిన మండలాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుండి ఫలితాలు ప్రకటించే వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధం. ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు, కవ్వింపు చర్యలు, గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు, ఫారెస్ట్ అధికారులు, కేంద్ర బలగాలు, హెూమ్‌గార్డులు మరియు ఎస్ పి ఓ లకు మాత్రం ఈ నిషేధాలు వర్తించవని తెలిపారు.ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు చట్టపరమైన అనుమతిలేకుండా చేపట్టకూడదని, పోలింగ్ కేంద్రాలకు ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు, కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సిపి స్పష్టం చేశారు. తాత్కాలిక నిర్మాణాలు అయిన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా అనుమతి తప్పనిసరి అని చెప్పారు. మైకులు, లౌడ్ స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం, సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు, గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవ్యతిరేకమని పేర్కొన్నారు.



# అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ సెంటర్ పైన పథకంపై శిక్షణ నైపుణ్య కార్యక్రమం

కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 09/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని క ృషి విజ్ఞాన కేంద్రంలో అగ్రి-క్లినిక్, అగ్రి-బిజినెస్ సెంటర్ పథకం పైన శిక్షణా నైపుణ్య కార్యక్రమం ను నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నా బర్డ్) అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లు, వ్యవసాయ సంబంధిత కోర్సులు చేసిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని, అదేవిధంగా ప్రైవేట్ అగ్రి-క్లినిక్‌లు మరియు అగ్రి-బిజినెస్ సెంటర్‌ల ద్వారా రైతులకు వ్యవసాయంలో మెరుగైన సలహాలు, సేవలను అందించడం, తద్వారా వ్యవసాయ ఉత్పాదకత, రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా వ్యవసాయంలో కొత్త సాంకేతిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం నాబార్డ్ డి.డి.యం జై ప్రకాష్ మాట్లాడుతూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన నోడల్ శిక్షణ సంస్థల



ద్వారా 45 రోజుల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ పొందిన అభ్యర్థులు తమ వ్యాపార యూనిట్లను స్థాపించడానికి బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చనీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నా బర్డ్) ద్వారా సబ్సిడీ అందించబడుతుందని, ప్రాజెక్ట్ వ్యయంలో 44 శాతం సబ్సిడీ మహిళలకు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఈశాన్య, కొండ ప్రాంతాల వారికి లభిస్తుందని, ఇతరులకు 36 శాతం సబ్సిడీ లభిస్తుంది. ఒక వ్యక్తి ప్రాజెక్ట్‌కు గరిష్టంగా ?20 లక్షలు, ఐదుగురు సభ్యుల గ్రూప్ ప్రాజెక్ట్‌కు ?100 లక్షల వరకు ప్రాజెక్ట్ వ్యయం ఉందని తెలిపారు.




కేవికే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త డా ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని భవిష్యత్తు లో మంచి ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. కేవీకే వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా ఎల్ మహేష్ మాట్లాడుతూ కేవీకే నోడల్ శిక్షణా కేంద్రం గా 2017 నుండి ఇప్పటి వరకు 5 బ్యాచ్ లో 101 మందికి శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. ఈ శిక్షణ తో ఉపాధి పొందిన వారు తమ యొక్క అభిప్రాయాలను తెలియజేశారు.
ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ బ్యాంక్ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతనకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తేలపూట శ్రీదేవిని గెలిపించాలని ఇంటింటికి తెలుపుతూ ప్రచారం చేస్తున్న.. జిల్లా యువజన నాయకులు అడపా అనీల్ చౌదరి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ తల్లాడ డిసెంబర్ 9 (అక్షరంన్యూస్)
తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తేలపూట శ్రీదేవి గెలుపే లక్ష్యంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల వద్దకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూతమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్న జిల్లా యువ నాయకుడు అడపా అనిల్ చౌదరి ... ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 09/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పూజా%--%అర్చనలు జరిపిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అచంచల నిబద్ధతతో చేసిన క ృషి అపారమని, ఆమె సంకల్పంతోనే కోట్లాది ప్రజల కల నిజమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరని, ఆమె ఆరోగ్యంగా దీరౌయుష్షుతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు బంధు, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీతో పాటు నిరుపేద కుటుంబాల గ ృహ స్వప్నాలను సాకారం చేస్తున్న 'ఇందిరమ్మ ఇండ్లు' పథకాలను గుర్తు పెట్టుకొని, ఈ ప్రజాహిత కార్యక్రమాలు మరింత బలపడేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్‌లుగా, వార్డ్ సభ్యులుగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగ రామక ృష?, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుపెద్ది శివకుమార్, మంకు ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మీచరాజయ్య, బండి మల్లయ్య, మరి వీరారెడ్డి, మూడేళ్ల రమేష్, ధర్మకర్తలు గుడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, కురిమిళ్ళ చిరంజీవి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, కేటీకే తిరుపతిరెడ్డి, బుర్ర రమేష్, సరిముల సదానందం, మారెపల్లి వేణు, మారేపల్లి వంశీ, రేణిగుంట రవీందర్, రావుల రాజబాబు, భోగం రాజేందర్, దాసరి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పలు మండలాలలో ప్లాగ్ మార్చ్ నిర్వహణ



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 9/అక్షరం న్యూస్ :-తెలంగాణ రాష్ట్రానికి 2వ గ్రామపంచాయతీ ఎన్నికల ద ృష్ట్యా జిల్లా ఎస్పీ ఎస్పీశబరిష్, ఐపీఎస్ సూచనల మేరకు, మంగళవారం సీఐ కేసముద్రం సత్యనారాయణ ఆధ్వర్యంలో మేము కేసముద్రం సర్కిల్ పరిధిలో ని సమస్యాత్మక గ్రామాలలో,నెల్లికుదురు మండలం ఆలేరు, ఇనుగుర్తి గ్రామం మరియు మండలం కేసముద్రం మండలం,ఉప్పరపల్లి మరియు కాట్రపల్లి గ్రామాలలో సర్కిల్ ఫోర్స్ మరియు క్యూఆర్టి తో ఓటర్లలో విశ్వాసం పెంపొందించడానికి మరియు ఇబ్బందులను స ృష్టించేవారికి హెచ్చరికగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సీఐ సత్యనారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మానేరు బ్రిడ్జిపై ఇరువైపులా గ్రిల్స్ కంచే ఏర్పాటు చేసి ఆత్మహత్యలను “అరికట్టాలి”


- కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న నేషనల్ ఉమెన్స్ రైట్స్ జిల్లా కన్వీనర్ బూర యాదగిరి



రాజన్న సిరిసిల్ల/జిల్లా స్టాపర్/ డిసెంబర్ 9 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల తంగళ్ళపల్లి మధ్యలో మానేరు బ్రిడ్జి పై ఇరువైపులా గ్రిల్స్ కంచె ఏర్పాటు చేసి ఆత్మహత్యలను అరికట్టాలని నేషనల్ ఉమెన్స్ రైట్స్, జస్టిస్ మూమెంట్ జిల్లా కన్వీనర్ బూర యాదగిరి కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బూర యాదగిరి మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ సమీపంలోని మిడ్ మానేరు వాగులో బ్యాక్ వాటర్ ఉన్నందున తంగళ్ళపల్లి, సిరిసిల్ల పట్టణ ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ కలహాలతో క్షణికావేశంలో మానేరు వాగులో దూకుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పదుల సంఖ్యలో ఆత్మహత్య చేసుకున్నారని గత రెండు వారాలలో ఆరేడు మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ఆత్మహత్యలను అరికట్టాలంటే మానేరు బ్రిడ్జిపై గ్రిల్స్ కంచే ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.

## ఊరు అభివృద్ధే ధ్యేయం

- సర్పంచ్ అభ్యర్థి కొర్ర గోపాల్



భీమదేవరపల్లి, డిసెంబర్ 09(అక్షరం న్యూస్):
వీరభద్రనగర్ పంచాయతీ సర్పంచ్ పదవికి బరిలో ఉన్న కొర్ర గోపాల్ గ్రామాభివ ృద్ధికై ముందుండి పనిచేస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ఐదు గుంటల స్థలాన్ని తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందించనున్నట్లు ప్రకటించారు. తండ్రి మంక్యా నాయక్ స్ఫూర్తితో ప్రజా ప్రయోజనాల కోసం క ృషి చేయడం తమ కుటుంబ సంప్రదాయమని గోపాల్ చెప్పారు. గ్రామంలోని ప్రధాన రహదారుల మరమ్మతులు, తండాకు సబ్‌స్టేషన్ ఏర్పాటు, తండా నుంచి ముత్తారం తండా మధ్య ప్రధాన రహదారి నిర్మాణం, తండాలో త్రాగునీటికి శాశ్వత ఏర్పాట్లు వంటి పలు అభివ ృద్ధి కార్యక్రమాలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఊరు బాగుపడడమే తన ప్రాధాన్యమని, ప్రజలు ఒక అవకాశాన్ని ఇవ్వాలని తండావాసులను కోరారు.

## ప్రభుత్వ కళాశాలలకు దగ్గర లో ఉన్న కృష? వైన్ షాప్‌ను తొలగించాలి



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 09/అక్షరం న్యూస్:
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల దగ్గర లో ప్రజల వివాసాల నివాసాల ప్రాంతంలో ఏర్పాటు చేసిన క ృష? వైన్స్ దుకాణాన్ని తొలగించాలని కోరుతూ విద్యార్థి సంఘ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు నిరసన తెలిపి ధర్నా రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి ఏనాడు ప్రభుత్వ కళాశాలలో ఆలయాలు ఉన్న ఈ ప్రాంతంలో వైన్ షాపులను ఏర్పాటు చేయలేదని ఈ ప్రాంతంలో ఎక్కువగా విద్యార్థులు మహిళలు రహదారి వెంట వెళ్తారని ఇలాంటి ప్రాంతంలో వైన్ షాప్ లను ఏర్పాటు చేస్తే విద్యార్థిని విద్యార్థులకు మహిళలకు ఇబ్బందులకు గురవుతారని వెంటనే యొక్క వైన్ షాపులు తొలగించాలని జిల్లా కలెక్టర్ , అబ్కారీ శాఖ జిల్లా అధికారికి, స్థానిక అధికారులకు వినతిపత్రం అందజేసిన కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోపోవడంతో ధర్నాకు తిరిగినట్టు వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అబ్కారీ శాఖ అధికారులు వైన్ షాప్ ను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో పలు ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమతి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 9/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కలని సహకారం చేసిన రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి,టపాసులు కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల ఆకాంక్షను,ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరికను, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ కి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి,మండల నాయకులు బండారు గోపమ్మ-దయాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, తండా వెంకటేశ్వర్లు, ఏటురోజు సత్యం,తండా సంపత్, పలుస వెంకన్న, పలుస రాకేష్,నలగుర్తి ఉప్పలయ్య,కట్ల పాపయ్య,బండారు వేణు కార్తీక్,తోట అఖిల్, పరకాల కుమార్,ఎండీ రఫీ, హరి క ృష?, వార్డు మెంబర్ అభ్యర్థులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, గ్రామ మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 9/అక్షరం న్యూస్ :-

కోరుకొండ పల్లి గ్రామంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి,సిపిఐ మాజీ కార్యదర్శి మాంకాల శ్రీరాములు గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరినారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి రాష్ట్ర ప్రగతి మహబూబాబాద్ జిల్లాలో మాజీ గౌరవ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ నాయకత్వంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందిందని,అట్టి అభివృద్ధి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రగతి కుంటుబడ్డదని మరల బి ఆర్ ఎస్ ప్రభుత్వమే రేపు రాబోతుందని ఇప్పుడు స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని రేపు రాబోయే ప్రభుత్వానికి స్వాగతం పలుకుదామని గ్రామా భివృద్ధి ప్రజా సంక్షేమం పై దృష్టి సారించి స్థానిక సర్పంచ్ అభ్యర్థిగా నిలబడ్డ మంకాల భాస్కర్ ను గెలిపించి ప్రజల కు సేవ చేస్తానని చెప్పినారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ ,సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులో వీరు నాయక్, ప్రచార కార్యదర్శి భానోత్ వెంకన్న, కొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బీరం రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచి పనికిరా కొమర మల్లు, ఉప్పల్ రెడ్డి యాకమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పంచాయితీ 7 వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా

- **వార్డు అభ్యర్థి దండి సాయి కుమార్**



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా / డిసెంబర్ 9/ అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని 7 వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా నన్ను 7వ వార్డు అభ్యర్థిగా నన్ను గెలిపించాలని అన్నారు సేవా కార్యక్రమాలలో ప్రజల్లోకి చేరిన యువ నాయకుడిని అని చిన్నతనం నుంచే చదువులో ముందంజులో ఉన్నానని సేవా కార్యక్రమాలకు మీ ముందుకు వస్తున్నాను యువతకు అండగా నిలుస్తూ సమాజంలో మార్పు దిశగా అడుగులు వేస్తున్న అని అన్నారు ఆశతో ఉన్న వాడికి అధికారమిస్తే దోచుకుంటాడు ఆశయంతో ఉన్నవాటికి అధికారమిస్తే అభివృద్ధి చూపిస్తాడని ఈ సందరరేగా తెలిపారు ఈనెల 11వ తేదీన జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో స్టూల్ గుర్తుకు ఓటు వేసి వార్డు సభ్యులుగా నన్ను గెలిపించాలని కోరారు

## ప్రజా సేవే మా ధ్యేయం గ్రామ అభివృద్ధి మా లక్ష్యం, గ్రామ ప్రజలే మా దేవుళ్ళు

- **అధికార పార్టీకి ఓటు వేద్దాం గ్రామ అభివృద్ధి కి బాటలు వేద్దాం.**
- **కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి : పాల్వాయి వెంకటరెడ్డి.**



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 9/అక్షరం న్యూస్ :- కాట్రపల్లి గ్రామంలోని సర్పంచ్ అభ్యర్థి పాల్వాయి వెంకటరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడప తిరుగుతూ గ్రామ ప్రజలను ప్రతి ఆడబిడ్డలను యువకులను పెద్దలను ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో మాట్లాడుతూ ఓటను అభ్యర్థించడం జరిగింది. ఈ సందరరేగా వారు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నా గత 40 - 50 సంవత్సరాల,రాజకీయ జీవితంలో ఎలాంటి పదవులకు ఆశించకుండా పార్టీలకతీతంగా కులాలకు అతీతంగా ఎవరికి ఎలాంటి సమస్యలు కష్టాలు వచ్చినా నా వంతు బాధ్యతగా నీతి న్యాయం ధర్మం కోసం నా గ్రామ ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలు తీర్చుకుంటూ గ్రామంలో ఉన్న యువకులను పెద్దలను కలుపుకొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తూ నా యొక్క నీతి న్యాయం ధర్మాన్ని చూసి సర్పంచి అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించి పుట్ బాలు గుర్తుపై వారి అమూల్యమైన ఓటు వేసి అధిక మెజారిటీతో నన్ను గెలిపిస్తారని పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూఈరోజు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు యువకులు మహిళలు ప్రతి ఒక్కరు పాల్గొనడం జరిగింది.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

- **వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దు సైబర్ క్రైమ్ డీఎస్పీ : బి.అశోక్ కుమార్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్ 09/అక్షరం న్యూస్: వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దనీ సైబర్ క్రైమ్ డీఎస్పీ బి.అశోక్ కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భరోసా బృందం, సైబర్ సెక్యూరిటీ విభాగం అధికారులు సంయుక్తంగా సుజాతనగర్ లోని శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో లైంగిక వేధింపులు, సైబర్ భద్రతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డీఎస్పీ బి.అశోక్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సైబర్ క్రైమ్ సీఐ ఎస్.జితేందర్, భరోసా ఇన్‌స్పెక్టర్ బి.రాము, భరోసా ఎస్సై అరుణ, భరోసా కో-ఆర్డినేటర్ రేణుక, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా డీఎస్పీ అశోక్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, ఫోటోలు- వీడియోల మార్పు చేయడం (మారిరేగ్), మహిళలు, చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ,నకిలీ ప్రొఫైల్ మోసాలు మరియు డిజిటల్ వేదికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగిక దాడులు మరియు వేధింపులకు గురైన బాధితులకు భరోసా కేంద్రం అందించే సేవలను గురించి వివరించారు. అలాగే మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ఆర్థిక సమస్యలను వివిధ ఉదాహరణలతో వివరించారు. భరోసా కేంద్రం స్థాపన అవసరాన్ని, అందించే సేవలను మరియు పిల్లల రక్షణ కోసం అమలు చేసే పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. యువత, మహిళలు సైబర్ వాతావరణంలో సురక్షితంగా ఉండేందుకు, జరిగే ఏవైనా వేధింపులను నిరరేయంగా ఆవిష్కరించి సహాయం పొందేందుకు అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్,నకిలీ ప్రొఫైల్ మోసాలు మరియు డిజిటల్ వేదికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగిక దాడులు మరియు వేధింపులకు గురైన బాధితులకు భరోసా కేంద్రం అందించే సేవలను గురించి వివరించారు.అలాగే మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ఆర్థిక సమస్యలను వివిధ ఉదాహరణలతో వివరించారు.

## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్



కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 09 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం పరిధిలోని రామకృష? కాలనీ, మహాత్మా నగర్ గ్రామాలలో ప్రజల భద్రత, ఎన్నికల నియమాల పటిష్ట అమలు లక్ష్యంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎల్ఎండి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నియమాలపై అవగాహన కల్పించారు.సమస్యలు సృష్టించే వారి ప్రవర్తన మార్చడమే లక్ష్యమని, ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని, విభేదాలు, వర్గ తగాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల వేళ గొడవలు భవిష్యత్తులో సమస్యలకు దారితీస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తొలి విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

- **ప్రజలందరూ నిరరేయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ డిసెంబర్ 09/అక్షరం న్యూస్: జిల్లాలో జరుగు తొలి విడత పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 320 పోలింగ్ స్థానాలలోని 1510 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1700 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 1510 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-723, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-157, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-24, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-16, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-590 లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలందరూ నిరరేయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## నగరపాలక సంస్థ వార్డు అధికారులతో సమీక్ష సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పారిశుధ్యం , నీటి సరఫరా , వీధి దీపాల నిర్వహణ తదితర మౌళిక వసతుల నిర్వహణలో సేవా లోపాలు తలెత్తకుండా వార్డు అధికారులు సమర్దవంతంగా పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహి%శీ%చి వివిధ మున్సిపల్ సేవల అమలు తీరుపై చర్చించారు. ఈ సంధరరేగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రవేశ పెట్టిన రెండు పూటలా పని చేసే విధానాన్ని , సిబ్బంది హాజరును , చెత్త సేకరణ , డి ఆర్ సి కేంద్రానికి పొడి చెత్త , కంపోస్ట్ యార్డు కు పొడి చెత్త వెళ్ళేలా పర్యవేక్షించాలని అన్నారు . నీటి సరఫరాకు సంబందించి నిరీ?త సమయానికి విడుదల చేయడం , లీకేజీ లు వెంటనే అరికట్టడం , కనీసం ప్రతి 15 రోజులకు ఒక సారి ట్యాంకు శుభ్రం చేయడం వంటి పనులు కూడా పర్యవేక్షించాలని అన్నారు . నీటి శుద్దత కు సంబందించి పరీక్ష నిర్వహించే విధానం పై అమృత్ మిత్రలకు , వార్డు అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేలా చూడడంతో పాటు కొత్తగా వేసిన స్తంభాలకు లైట్లు వెలిగించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు . అలాగే నగర పాలక సంస్థ నిర్వహణకు ప్రదాన వనరు అయిన ఆస్తి పన్ను , నల్లా బిల్లు లు లక్ష్యం ప్రకారం వసూలు చేయాలని అన్నారు. ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జల శక్తి అభియాన్ కింద ఇంకుడు గుంతల ఫోటోలు ఆన్ లైన్ లో, నల్లా వినియోగదారుల వివరాలు అమృతమ్ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఆర్ ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , డి ఇ లు , ఎ ఇ లు , వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609